# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి 9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -48 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 7 జూన్ 2026


# కాక్రోచ్ ల ఆందోళన




## కేంద్రాన్ని నిలదీసిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే

**అంబేద్కర్ (భగత్ సింగ్ సావిత్రిబాయి పూలే ఫొటోలతో నినాదాల హోరు**

**ఒక చేతిలో రాజ్యాంగం, మరో చేతిలో జాతీయ జెండా**

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకూ నిరసనలు కొనసాగుతాయని వెల్లడి**

**జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన**

**న్యూఢిల్లీజూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** నీట్ తదితర ప్రవేశ పరీక్షలు, రిక్రూట్మెంట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను పరిష్కరించేందుకు ప్రస్తుత విద్యా**మిగతా 2లో...**

# తప్పులు చేసేవారిని వదిలించుకుంటా



## సర్వే చేస్తాం... తేడాగా ఉన్నవాళ్లను వదిలించుకుంటాం: క్యాడర్ కు చంద్రబాబు క్లారిటీ

**పనితీరు ఆధారంగానే పార్టీలో గుర్తింపు ఉంటుందని చంద్రబాబు స్పష్టీకరణ**

**డీఎస్సీపై 'గొడ్డలి పార్టీ' దుష్ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టామన్న ముఖ్యమంత్రి**

**లోకేష్ పట్టుదలతో పనిచేసి మంగళగిరిని టీడీపీకి కంచుకోటగా మార్చారని ప్రశంస**

**ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నామని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని శ్రేణులకు సూచన**


**మద్యనిషేధ హామీని గాలి కొదిలేసిన జగన్**

**సిపిఎస్ రద్దు చేస్తామని మోసం చేసిన వైసిపి**

**జాబ్ క్యాలెండర్ పేరుతోనూ మోసం చేశారు**

**టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో భేటీ చంద్రబాబు విమర్శలు**

**అమరావతి,జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీలో ఇకపై పనితీరే ప్రామాణికమని, తప్పులు చేసే వారిని, తేడాగా వ్యవహరించే వారిని వదిలించుకుంటానని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పార్టీ పదవుల నుంచి ఎన్నికల టిక్కెట్ల కేటాయింపు వరకు నిరంతరం సర్వేలు చేయిస్తానని, ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన తేల్చి చెప్పారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొని, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రజలతో మంచిగా ఉంటున్నాం, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నాం,**2లో...**



# జనసేన తరపున లింగమనేని నామినేషన్

**జనసేన తరపున తొలి రాజ్యసభ సభ్యుడిగా పెద్దల సభలోకి అడుగుపెట్టనున్న లింగమనేని**

**లింగమనేని సభ్యత్వాన్ని సమర్థిస్తూ సంతకాలు చేసిన కూటమి ఎమ్మెల్యేలు**



**అమరావతి,జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా లింగమనేని రమేష్ అసెంబ్లీలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జనసేన పార్టీ తరపున రాజ్యసభ రేసులోకి ఒక అభ్యర్థి అధికారికంగా ఎంట్రీ ఇవ్వనుండటం ఇదే తొలిసారి కావడం విశేషం.

ఈ నామినేషన్ ప్రక్రియ అధికార ఎన్డీఏ కూటమిలోని మూడు భాగస్వామ్య పార్టీల మధ్య ఉన్న బలమైన

# గోదావరి పుష్కరాలకు మరింత శోభ



**పంచాయతీల నుంచి మురుగు నీరు నదిలోకి కలవకూడదు**

**ప్రతి పంచాయతీలోనూ ప్రత్యేక ప్రణాళిక అవసరం**

**మ్యాజిక్ డ్రెయిన్లతో మంచి ఫలితాలు**

**మునికూడలి పుష్కర ఘాట్ ను మోడల్ గా తీర్చిదిద్దుతాం**

**మునికూడలి ఘాట్ కి సప్తర్షి పుష్కర్ ఘాట్ గా నామకరణం**

**గోదావరి మోడల్ పుష్కర్ పంచాయతీ ప్రణాళికపై సమీక్ష చేసిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**

**అమరావతి,జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** 'గోదావరి పుష్కరాలను స్వచ్ఛంగా, శుభ్రంగా నిర్వహించాలన్నది కూటమి ప్రభుత్వ తపన. ఇందుకు అనుగుణంగా గోదావరి పుష్కరాలకు ఆతిథ్యం ఇచ్చే 268 గ్రామ పంచాయతీలను మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దుతాం. పంచాయతీల నుంచి వచ్చే మురుగు నీరు చుక్క కూడా గోదావరిలోకి కలవడకుండా చర్యలు తీసుకోవాలి. జీరో లిక్విడ్ డిశ్చార్జి పంచాయతీలుగా తీర్చేదిద్దే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలి. ఇందుకు పక్కా ప్రణాళికను సిద్ధం చేయాల'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు.**మిగతా 2లో...**

# తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థుల ప్రకటన

**ముగ్గురి పేర్లను ఖరారు చేసిన టీడీపీ నాయకత్వం**

**సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్‌లకు అవకాశం**

**అభ్యర్థులను అధికారికంగా ప్రకటించిన చంద్రబాబు**



**అమరావతి,జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తమ రాజ్యసభ అభ్యర్థులను ఖరారు చేసింది. ముగ్గురు అభ్యర్థులతో కూడిన జాబితాను పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం అధికారికంగా విడుదల చేశారు. జూన్ 18న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ తరపున సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ బరిలో నిలవనున్నారు.**మిగతా 2లో...**



# ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు..

**దక్షిణ కోస్తా, రాయలసీమకు అలర్ట్**

**జూన్ 4న కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు**

**ఏపీలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు**

**అమరావతి,జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. వాతావరణ శాఖ అధికారుల సమాచారం ప్రకారం...**మిగతా 2లో...**

# ఏపీ యువత భవిష్యత్తే లక్ష్యం

## రష్యాలో మంత్రి నారా లోకేష్ కీలక భేటీలు

**సంక్షోభంలోనూ అవకాశాలు సృష్టించడమే నాయకత్వమన్న లోకేష్**

**ప్రవాస భారతీయులు ఏపీ బ్రాండ్ అంబాసిడర్లుగా మారి అభివృద్ధిలో భాగం కావాలని పిలుపు**

**అమరావతి, విశాఖలో స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కోసం యాండెక్స్ సంస్థతో కీలక చర్చలు**

**టీచర్లు లేని వినూత్న 'స్కూల్ 21'ను సందర్శించి, విద్యా విధానాలపై అధ్యయనం**




# ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారు

**సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే హక్కు రేవంత్ కు లేదన్న హరీశ్**

**కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదని వ్యాఖ్య**

**ఈ ఏడాది 75 శాతం కృష్ణా నీటిని ఏపీ వాడుకుందని ఆరోపణ**

**జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు.నేడు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు...బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి **మిగతా 2లో...**



## తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థుల ప్రకటన

**మొదటిపేజీ తరువాయి**

వివరాల్లోకి వెళ్తే, రాజ్యసభ అభ్యర్థులుగా పారిశ్రామికవేత్త సానా సతీష్, ప్రముఖ విద్యావేత్త, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, పార్టీ సోషల్ మీడియా విభాగం ముఖ్య నేతగా ఉన్న చింతకాయల విజయ్‌లను ఎంపిక చేసినట్లు పార్టీ ప్రకటించింది. రానున్న ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై కొంతకాలంగా పార్టీ వర్గాల్లో చర్చలు జరగ్గా, చివరికి అధిష్టానం ఈ ముగ్గురి పేర్లను ఖరారు చేసింది. ఈ ముగ్గురిని చంద్రబాబు ఇవాళ తన క్యాంపు కార్యాలయానికి పిలిపించి స్వయంగా బి-ఫారాలు అందజేశారు. వారు సోమవారం నాడు నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం నుంచి అధికారికంగా పత్రికా ప్రకటన వెలువడింది. కాగా, ఏపీలో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవడం తెలిసిందే. కూటమి పొత్తు ధర్మం ప్రకారం నాలుగు స్థానాల్లో ఒకటి జనసేనకు కేటాయించగా, తమ అభ్యర్థిగా జనసేన పార్టీ లింగమనేని రమేష్ పేరును ఖరారు చేయడం తెలిసిందే.

## జనసేన తరపున లింగమనేని నామినేషన్

**మొదటిపేజీ తరువాయి**

ఐక్యతను స్పష్టం చేసింది. లింగమనేని రమేష్ నామినేషన్‌ను సమర్థిస్తూ ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఒక బీజేపీ ఎమ్మెల్యే సంతకాలు చేశారు.

నామినేషన్ దాఖలు చేసే సమయంలో కూటమికి చెందిన ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా పెద్ద సంఖ్యలో అసెంబ్లీకి తరలివచ్చారు. వీరిలో నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, బొలిశెట్టి శ్రీనివాస్ నాయక్, వంశీకృష్ణ శ్రీనివాస్, పులపర్తి రామాంజనేయులు, దేవా వరప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, బీజేపీ ప్రతినిధి ఎన్. ఈశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మరోవైపు, మిగిలిన మూడు రాజ్యసభ స్థానాలకు టీడీపీ అభ్యర్థులు నామినేషన్ వేయనున్నారు. టీడీపీ అభ్యర్థుల పేర్లు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

## ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు..

**మొదటిపేజీ తరువాయి**

జూన్ 4న కేరళను తాకిన రుతుపవనాలు, అక్కడి నుంచి అత్యంత వేగంగా ముందుకు కదిలి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోకి అడుగుపెట్టాయి. రాబోయే కొన్ని రోజుల్లో ఇవి దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమ ప్రాంతమంతటా విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గత రెండు, మూడు రోజులుగా ఇప్పటికే తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. అయితే రుతుపవనాల రాకతో రాబోయే వారంలో ఏపీవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. గత కొన్ని రోజులుగా జనాలను హడలెత్తించిన భానుడి భగభగలు తగ్గి, ఉష్ణోగ్రతలు ఈ వర్షాలతో అదుపులోకి రానున్నాయి.

మరోవైపు రుతుపవనాల ప్రవేశంతో రైతన్నల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడితే, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సాగు పనులు.. ముఖ్యంగా వరి నారుమళ్లు, నాట్లు వేసే ప్రక్రియ ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా సాగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీ యువత భవిష్యత్తే లక్ష్యం

**మాస్కో,అమరావతి,జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్)::** ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన.. ప్రముఖ టెక్ సంస్థ యాండెక్స్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అమరావతి, విశాఖపట్నంలో స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థల అమలుపై కీలక చర్చలు జరిగాయి.

ప్రిడిక్టివ్ ట్రాన్సిట్ షెడ్యూలింగ్, పబ్లిక్ సేఫ్టీ అనలిటిక్స్, ఎఐ ఆధారిత ట్రాఫిక్ మానిటరింగ్ సిస్టమ్స్‌ను రెండు నగరాల్లో ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించినట్లు సమాచారం. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఆధునిక టెక్నాలజీ వినియోగంపై ప్రత్యేకంగా చర్చలు జరిగాయి. లాస్ట్ మైల్ రవాణా ఖర్చులను తగ్గించే మార్గాలపై కూడా లోకేష్ సూచనలు చేశారు. అలాగే క్విక్ కామర్స్, డెలివరీ ఫ్లీట్లలో ఆటోనమస్ వెహికల్స్ వినియోగంపై యాండెక్స్ బృందంతో చర్చించారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న ఎఐ డేటా సెంటర్‌కు సాంకేతిక భాగస్వామ్యం, అలాగే హై-పెర్ఫార్మెన్స్ క్లౌడ్ ఫ్రేమ్‌వర్క్‌ల వినియోగంపై కూడా సమావేశంలో చర్చలు జరిగినట్లు తెలిసింది. స్థానిక పరిపాలనలో ఎఐ మోడల్స్ వినియోగంపై సమావేశంలో చర్చలు జరిపారు. రష్యాలోని స్బేర్ సిటీలో యాండెక్స్ ఉన్నతస్థాయి బృందంతో కూడా మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఐదవ రోజు పలు కీలక సంస్థలతో ఆయన వరుస సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారు

**మొదటిపేజీ తరువాయి**

నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు. ఈ వైఫల్యానికి గానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని, రాబోయే రోజుల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని మళ్లీ ఓడించి, పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# ఆర్థికాభివృద్ధిని బలోపేతం చేద్దాం

### సామాన్య ప్రజల జీవన , వ్యాపార నిర్వహణ సౌలభ్యాలే లక్ష్యంగా సంస్కరణలు ఉండాలి :(ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతో ప్రధాని మోదీ భేటీ

**న్యూఢిల్లీ జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్)::** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతో సమావేశమయ్యారు. మన దేశ ఆర్థిక వృద్ధిని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన వ్యూహాలు, చర్యలు గురించి చర్చించారు. సామాన్య ప్రజల జీవన సౌలభ్యం, వ్యాపార నిర్వహణ సౌలభ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టాల్సిన సంస్కరణలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత్పై, అలాగే ప్రపంచంపై చూపే ప్రభావంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశం జరిగిన మరుసటి రోజే ఈ సమావేశం జరగడం గమనార్హం.కాగా శుక్రవారం ఆర్బీఐ గవర్నర్ కీలక ప్రకటనలు చేశారు. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, సప్లై చెయిన్ అంతరాయాలు ఉన్నప్పటికీ, రెపోరేటును 2.52 శాతం వద్ద యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంలో తాము తటస్థ వైఖరిని అవలంబిస్తున్నామని స్పష్టం చేశారు.ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, స్థూల ఆర్థిక పరిస్థితులను సమీక్షించిన తర్వాత, లిక్విడిటీ అడ్జస్ట్మెంట్ ఫెసిలిటీ కింద రెపో రేటును మార్చకుండా 5.25 శాతం వద్దే ఉంచాలని ఎంపీసీ నిర్ణయించిందని చెప్పారు. దీని ప్రకారం, స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ 5 శాతం వద్ద, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.5 వద్ద కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అనిశ్చితితో ఉందని, కీలకమైన వాణిజ్య మార్గాలు, సప్లై చెయిన్లకు అవాంతరాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వీటికి తోడు మార్కెట్ ఒడుదొడుకులు లాంటి సవాళ్లు ఎదుర్కొంటున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే గతంలో వచ్చిన ఇలాంటి పరిస్థితులతో పోల్చితే, నేడు భారత్ మరింత పటిష్టంగా ఉందని, సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొంటోందని అన్నారు. అయితే ప్రస్తుతం ఎదురవుతున్న అవాంతరాలను మనదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి వచ్చిన ఒక అవకాశంగా పాలసీదారులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.పశ్చిమాసియా సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో, గత నెలలో ప్రధాని మోడీ భారత పౌరులకు 7 విజ్ఞప్తులు చేశారు. ప్రధానంగా దిగుమతి చేసుకునే ఇంధనంపై ఆధారపడడం తగ్గించాలని, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఉపయోగించి, దేశ ఆర్థిక రక్షణకు సహకరించాలని ప్రజలను కోరారు. వీటితోపాటు ఇంటి నుంచి పనిచేయడం (వర్క్ ఫ్రమ్ హోమ్)కు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంధన వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. కనీసం ఒక ఏడాదిపాటు విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే వాడాలని, వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్) వైపు మళ్లాలని, బంగారం కొనుగోళ్లను నియంత్రించాలని పేర్కొన్నారు.అంతేకాదు ముడి చమురు ధరల్లో వచ్చే ఒడుదొడుకులను తట్టుకోవడానికి, భారతదేశ రవాణా విధానంలో మార్పు రావాలని ప్రధాని మోడీ కోరారు.

# కాక్రోచ్ ల ఆందోళన



**మొదటిపేజీ తరువాయి**

వ్యవస్థను సంస్కరించాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ శనివారంనాడు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ నిరసనలకు నాయకత్వం వహించగా, ప్రముఖ విద్యావేత్త, యాక్టివిస్ట్ సోనమ్ వాంగ్‌చుక్, పార్టీ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది సుదీర్ఘ పోరాటమని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ ఆరంభం మాత్రమేనని సీజేపీ స్పష్టం చేసింది. సీజేపీ మద్దతుదారులను ఉద్దేశించి అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంత వరకూ నిరసనలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇంకెంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేంత వరకూ అధికారులు వేచిచూస్తారని నిలదీశారు. తమ డిమాండ్ల నెరవేరేంత వరకూ ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. నిరసనలకు దిగితే జైలులో పెడతారేమోనని తన తల్లి భయపడినట్టు దీప్కే చెప్పారు. 'తమ పిల్లలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పితే ఏమవుతుందోనన్న భయం ఈ దేశంలోని ప్రతి తల్లికి ఉంది. ఈ ప్రభుత్వానికి భయపడి ఎంతకాలం బతకాలని ఆయన ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని నెలరోజుల నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ చర్చలు తీసుకోవడం లేదని, దీనికి బదులు ఇతర అంశాలపైనే వాళ్లు దృష్టి పెట్టారని అన్నారు. సీజేపీ అకౌంట్లు హ్యాక్ చేయడం, పోస్టులు డిలీట్ చేయడం చేస్తున్నారని చెప్పారు. పోస్టులను డిలీట్ చేయవచ్చు కానీ, తమను ఏమార్చలేరని అన్నారు. పేపర్ లీక్‌లు, విద్యావ్యవస్థలో తప్పిదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల పేర్లను ఆయన చదవి వినిపించారు. విద్యార్థుల మృతికి సీజేపీ సంతాపం ప్రకటించింది. జంతర్‌మంతర్ నిరసనల్లో పాల్గొనేందుకు ఆయన అమెరికాలోని బోస్టన్ నుంచి ఢిల్లీకి వచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్రను చేత్తో పట్టుకుని కనిపించారు. జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ విద్యాశాఖ మంత్రిగా ఆయన ఉండాలని



కోరారు. అయితే తనకు రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆలోచన లేదని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. యువకులే ఆ బాధ్యత చేపట్టాలన్నారు. రాజకీయవేత్తలు, ప్రభుత్వ అధికారుల పిల్లలు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదవాలని తాను కోరుకుంటు న్నట్టు చెప్పారు. సీజేపీ నిరసనలకు ప్రభుత్వం అనుమతించడాన్ని ఆయన స్వాగతించారు. నిరసన తెలపడం తనకు ఇష్టం లేకున్నా న్యాయం కోసమే ఆ పని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థలో మార్పు జరగాలని అన్నారు. కాగా, తదుపరి నిరసన ప్రదర్శనను జూన్ 23న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించే ఆలోచనలో సీజేపీ ఉంది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది యువత పాల్గొని కాక్రోజ్ జనతాపార్టీకి మద్దుతగా నిలిచారు.

# తప్పులు చేసేవారిని వదిలించుకుంటా

**మొదటిపేజీ తరువాయి**

సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తున్నాం. అన్నింటికీ మించి ఆత్మవిమర్శ చేసుకుంటున్నాం. అందుకే ఓటమి మన దరికి చేరదు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వారిని, తేడాగా ఉన్నవారిని వదిలించుకోవడానికి వెనుకాడను" అని స్పష్టం చేశారు.

గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచిస్తూ, మంగళగిరి నియోజకవర్గాన్ని ఉదాహరణగా చూపారు. "మంగళగిరిలో పార్టీ గెలిచి చాలా కాలమైంది. 2019లో లోకేష్ ఓడినా పట్టు వదలకుండా పనిచేసి, 2024లో అద్భుత విజయం సాధించారు. ఇప్పుడు ఆ నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చారు. అందరూ లోకేష్‌లా పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. మంచి సంకల్పంతో పనిచేస్తే దానికి తగ్గ వాతావరణం దానంతట అదే ఏర్పడుతుందని, 'ది సీక్రెట్' పుస్తకాన్ని ప్రతి కార్యకర్తా చదవాలని సూచించారు.

మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి గొడ్డలి పార్టీ చేతులెత్తేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. వైసీపీ హయాంలో సీపీఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని చెప్పి ఎందుకు పక్కన పెట్టేసిందని ప్రశ్నించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని గొడ్డలి పార్టీ మాట తప్పిందని ధ్వజమెత్తారు. ఇంతటితో ఆగకుండా వ్యవస్థలను విధ్వంసం చేసిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో చెప్పినవి చేయకపోగా తమ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ-2025పై బురద జల్లుతోందని ఆగ్రహించారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యపై ఎలా దుష్ప్రచారం చేసి లబ్ది పొందారో... డీఎస్సీ విషయంలోనూ దుష్ప్రచారంతో లబ్దిపొందాలనుకున్నారని దుయ్యబట్టారు.

డీఎస్సీ నిర్వహణపై ఆధారాలతో సహా జగన్ అండ్ కోకు కౌంటర్ ఇచ్చామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్‌తో గొడ్డలి పార్టీ నేతలు డిఫెన్సులో పడ్డారని చెప్పుకొచ్చారు. దుష్ప్రచారం చేయడం, ఫేక్ రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీ విధానం, సిద్ధాంతమని విమర్శించారు. అధికారంలో ఉన్నామని... సహనం, ఓపిక అవసరమని.. కానీ గొడ్డలి పార్టీ ఆగడాలు శ్రుతిమించితే వదిలిపెట్టమని హెచ్చరించారు. మంచి ఆలోచనలు చేసే వాళ్లకు మంచి వాళ్లే సహాయపడతారని అన్నారు. చెడు ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ గొడ్డలి బ్యాచ్ జమ అవుతుందని ఎద్దేవా చేశారు. ఇకపై టీడీపీకి ఓటమి లేదని, రాదని తెలిపారు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలతో మంచిగా ఉంటున్నామని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నామని.. సంక్షేమ పథకాలు - అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చామని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఆత్మవిమర్శ చేసుకుంటున్నామని.. అందుకే టీడీపీకి ఓటమి రాదని పేర్కొన్నారు. పార్టీ పదవులు మొదలుకుని టికెట్ల కేటాయింపుల వరకు నిరంతరం సర్వేలు చేయిస్తున్నామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లని వదిలించుకుంటానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఏం ప్రచారం చేశారో... అవన్నీ తమ ప్రభుత్వం చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని గడప గడపకు వెళ్లి చెప్పాలని దిశానిర్దేశర చేశారు. ఆనాడు చెప్పిన వాటిని ఈనాడు నెరవేరుస్తున్నామనే విషయాన్ని ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. మంగళగిరిలో టీడీపీ గెలిచి చాలా కాలమైందని... 2019 ఎన్నికల్లో నారా లోకేశ్ పోటీ చేసినా ఓడిపోయారని ప్రస్తావించారు. ఆ తర్వాత పట్టుపట్టి పనిచేశారని.. 2024లో అద్భుత విజయం సాధించారని ప్రశంసించారు. గెలిచిన తర్వాత కూడా మంగళగిరిలో లోకేశ్ చక్కగా పని చేస్తున్నారని.. ఇప్పుడు మంగళగిరి టీడీపీకి కంచుకోటగా మారిందని చెప్పుకొచ్చారు. యుద్ధాన్ని గెలిపించే బాధ్యత తనదని... తనతో పాటు అలుపెరగకుండా యుద్ధం చేసే బాధ్యత టీడీపీ శ్రేణులదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కేంద్రంలోనూ గతానికి మించి ఓట్లు రావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ పరంగా చేయాల్సిందంతా చేస్తామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అన్నిరకాలుగా అండగా ఉంటామని... ప్రభుత్వం చేసే అభివృద్ధిని అందిపుచ్చుకునేలా కార్యకర్తలు ఆలోచించాలని అన్నారు. భవిష్యత్తు రాజకీయాలకు కూటమితోనే వెళ్తున్నామని.. వెళ్తామని స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ముందు బీజేపీతో పొత్తులో ఉన్నా కూడా ఓట్లు చీలకూడదనే.. టీడీపీతో కలుస్తానని పవన్ కల్యాణ్ చెప్పారని అన్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో కూటమిగా వెళ్లడంతోనే 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిచామని ప్రస్తావించారు. పార్టీ అగ్రనేతలు మొదలుకుని... కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ బ్రాడ్ మైండ్‌తో ఆలోచించాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు.

# గోదావరి పుష్కరాలకు మరింత శోభ

**మొదటిపేజీ తరువాయి**

గోదావరి మోడల్ పుష్కర్ పంచాయతీ ప్రణాళికపై శనివారం గోదావరి పుష్కరాలకు సంబంధించిన జిల్లా కలెక్టర్లతో, పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "గోదావరి పుష్కర ఘాట్లు, పుష్కర నగర్ ల వద్ద ఏర్పాట్లు, సౌకర్యాల విషయంలో ముందస్తు ప్రణాళిక అవసరం. ముఖ్యంగా కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణ అనేది లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నాం. ఇందుకు అనుగుణంగా పని చేయండి. పుష్కర నగర్ల వద్ద పార్కింగ్, వీధి దీపాలు, వస్త్రాలను మార్చుకునే గదులు, జల్లు స్నానాలు, రోడ్లు, డ్రైయిన్లు, ఆలయాలు, ఇతర ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండేలా చూడండి. వాహనాల నిలుపుదలకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ప్రత్యేకంగా ఇవ్వండి. ఏ ప్రాంతం వైపు నుంచి వచ్చే వారు ఆ ప్రాంతంలోనే స్నానాలను ఆచరించి వెళ్లేలా చూడండి. ఘాట్ వెడల్పు, వచ్చే జనంపై ముందస్తు అంచనా అనేది చాలా ముఖ్యం. అవసరం అయితే వచ్చే భక్తులను బట్టి ఘాట్ వెడల్పు పెంచుకునే వెసులుబాటును ముందస్తుగానే ఉంచుకోండి. పంచాయతీల నుంచి చుక్క మురుగు నీరు గోదావరిలో కలవకూడదుగోదావరిలోకి మురుగు నీరు కలవకుండా పక్కా చర్యలు తీసుకోవాలి. పంచాయతీల మురుగు నీటి వ్యవస్థను సరిదిద్దాలి. పుష్కరాలకు సంబంధించిన పంచాయతీల్లో సీసీ రోడ్లు, మ్యాజిక్ డ్రైయిన్ల ద్వారా మురుగు నీటిని సమూలంగా అరికట్టేలా పంచాయతీలవారీగా ప్రణాళికను సిద్ధం చేయండి. గోదావరిలోకి పంచాయతీల నుంచి చుక్క మురుగునీరు కూడా రాకుండా చేయాలి. దీనికి సంబంధించి ఏ పనులు చేయాలి..? ఎంత ఖర్చు అవుతుంది..? అనే ప్రణాళికను వెంటనే చూసుకోవాలి. ప్రధాన ఘాట్లలో గోదావరికి హారతి కార్యక్రమం గురించి దేవాదాయ శాఖను సమన్వయం చేసుకొని ఆలయాల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయండి. మ్యాజిక్ డ్రైన్ల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. పంచాయతీల్లో మురుగు నీరు కనిపించకుండా ఈ డ్రైన్లు చేస్తున్నాయి. 80 మీటర్ల వెడల్పు ఉన్న ఈ ఘాట్ లో 75 వేల మంది పుష్కర స్నానం చేసేందుకు అనువుగా ఉంటుంది. ఈ ఘాట్ వద్ద అవసరం అయిన అన్ని ఏర్పాట్లను పక్కాగా చేయండి. పార్కింగ్ కోసం రైతుల పొలాలను ఉపయోగించినా, మట్టి తీసినా పార్కింగ్ ఫీజులో వారికి వాటా ఇచ్చేలా ప్లాన్ చేయండి. వారి అనుమతి తీసుకొని పుష్కరాలకు వారి సహాయసహకారాలతోనే ముందుకు వెళ్దాం. ఈ ఘాట్ వద్ద సోమేశ్వరాలయం, వేణుగోపాల స్వామి ఆలయాలున్నాయి. వీటిని ఆధునీకరించే పనులు వేగవంతం చేయండి. నేను ఈ నెలలో జరగనున్న కేబినెట్ సమావేశం తర్వాత మునికూడలి ఘాట్ ను సందర్శిస్తాను. చేయాల్సిన పనులను స్వయంగా పరిశీలిస్తాను. సమష్టిగా పనిచేసి పుష్కరాల నిర్వహణలో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలి" అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ కృష్ణతేజ, ఓఎస్డీ శ్రీ వెంకటకృష్ణ ఉన్నారు.

# ఎన్టీపిసి ఫ్లై యాష్‌తో కాలుష్యం నివారణ చర్యలపై అధికారులతో పవన్ సమీక్ష

**విజయవాడ,అమరావతి,జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ నుంచి వెలువడుతున్న ఫ్లై యాష్ (బూడిద) కాలుష్య సమస్య ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి చేరింది. మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జనసేన నాయకుడు అక్కల గాంధీ ఈ సమస్యను పవన్ కల్యాణ్‌కు వివరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మూలపాడు గ్రామానికి వచ్చిన పవన్ కల్యాణ్‌ను స్థానిక నాయకులు కలిసి ఎన్టీటీపీఎస్ బూడిద కాలుష్యంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. విద్యుత్ కేంద్రం నుంచి వెలువడుతున్న యాష్ కారణంగా పరిసర గ్రామాల్లో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి, వ్యవసాయ భూములకు తీవ్ర నష్టం జరుగుతోందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై పవన్ కల్యాణ్ సుమారు అరగంట పాటు స్థానిక నాయకులు, సంబంధిత వర్గాలతో చర్చించారు. బూడిద కాలుష్యం వల్ల రైతులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్టీటీపీఎస్ నుంచి వెలువడే ÷÷-ల యాష్ కారణంగా చెట్లు, పంటలు, పశువులు ప్రభావితమవుతున్నాయని, గ్రామాల్లో గాలి కాలుష్యం పెరుగుతోందని స్థానికులు చాలా కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఏపీ జెన్కో అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలుష్య నియంత్రణకు సంబంధించిన అంశాలను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచిస్తామని తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి అంజుమన్ కమిటీ అండ

**వివాహానికి రూ.10 వేల ఆర్థిక సాయం**



**అనంతపురం సంక్షేమం, జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్):**
సమాజ సేవలో భాగంగా అనంతపురం నగరానికి చెందిన ఓ నిరుపేద ముస్లిం కుటుంబానికి అంజుమన్ కమిటీ సభ్యులు ఆర్థిక చేయూత అందించారు. కుటుంబంలో జరగనున్న వివాహ కార్యక్రమం కోసం రూ.10 వేల నగదు సహాయాన్ని కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు.
అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఫిరోజ్ అహ్మద్, జనబలం బాబా, కమిటీ సభ్యులు కలిసి కుటుంబ సభ్యులకు ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్థిక ఇబ్బందులతో వివాహ కార్యక్రమం నిర్వహించడంలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తమ వంతు సహకారం అందించినట్లు తెలిపారు.

**వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత**
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించేందుకు అంజుమన్ కమిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు.అవసరాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత, సహకార భావం మరింత పెంపొందుతుందని వారు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, వివాహాలు తదితర అవసరాలకు పేద కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ద

# పెద్దటేకూరు గ్రామంలో కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 112 వ జయంతి ఘనంగా

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల సమితి**



**కల్లూరు ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఈ కార్యక్రమానికి కల్లూరు మండల కార్యదర్శిబి బి రాముడు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాధం హాజరై కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారత కమ్యూనిస్టు ఉద్యమానికి విశిష్ట నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు–కార్మిక వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత చంద్ర రాజేశ్వరరావు రావు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాము.కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు తన జీవితాన్ని ప్రజల సంక్షేమానికి అంకితం చేసి, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించి, పేదలు, రైతులు, కార్మికుల అభ్యున్నతి కోసం విశేష సేవలు అందించారు.నేటి తరానికి ఆయన జీవితం, ఆదర్శాలు స్ఫూర్తిదాయకం. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలనే సందేశాన్ని ఆయన తన జీవితంతో చాటిచెప్పారు. చల్లపల్లిలో ఆయన నివాసం చూస్తేనే ఆయన నిడాంప్ర జీవితాన్ని తెలియజేస్తుంది అనిఈ సందర్భంగా యువత ఆయన ఆశయాలను అధ్యయనం చేసి, సామాజిక బాధ్యతతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిస్తున్నాము. కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు చూపిన మార్గంలో నడుస్తూ బలోపేతం చేయడం ఆయనకు మనం అందించే నిజమైన నివాళి. ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాగంటి అయ్యా సీనియర్ రైతు సంఘం నాయకులు పుల్లన్న, భాష, బోయి సుంకులు, కొసనపల్లి భాష, చిన్న ఆంజనేయులు, రంగన్న, పెద్ద రాముడు, కుమారు, జింగిరి రాముడు తదితర రైతులు పాల్గొన్నారు

# సిపిఐ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి ఘనంగా

**భారత కమ్యూనిస్టు పార్టీ ఓర్వకల్లు మండల సమితి సిపిఐ**



**ఓర్వకల్లు ప్రజలు, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓర్వకల్లు మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ అగ్ర నాయకులు చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి నీ జరుపుకోవడం జరిగింది. ఈసందర్భంగా కామ్రేడ్ చంద్రరాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ సహాయ కార్యదర్శి సుధాకర్లు లు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు జీవితాంతం పేదలు, రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత నాయకుడని చంద్ర రాజేశ్వరరావు భావజాలం మరింత ప్రాసంగికంగా మారిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు అవసరమని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప్పులపాడు సిపిఐ నాయకులు ఆవుల రాజు కొందరుపాడు సిపిఐ నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు

# కర్నూలులో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అడిషనల్ ఎస్పీ జె. బాబు ప్రసాద్**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 6)**
యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని కర్నూలు అడిషనల్ ఎస్పీ జె. బాబు ప్రసాద్ సూచించారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు.కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఈగల్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే అవగాహన బ్రోచర్లు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మత్తు పదార్థాల నిర్మూలనకు కర్నూలు పోలీసులు మరియు ఈగల్ టీం చేపడుతున్న చర్యలకు ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్, సీసీఎస్ సీఐ రామకృష్ణ, ఎస్సై ఎర్రన్న, ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలీషా, కానిస్టేబుల్ రమేష్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రణభేరి గంగమ్మ ప్రధాన అర్చకుడి మృతి



**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 06 రిపబ్లిక్ న్యూస్**
శక్తిక్షేత్రం బోయకొండ సమీపంలోని రణభేరి గంగమ్మ ఆలయంలో ప్రధాన అర్చకుడిగా ఉన్న నాగరాజా 65 ఆకస్మికంగా మృతి చెందారు కొండపై గల బోయకొండ గంగమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో తొలిదర్శనం గా భక్తులందరూ నుంచి పూజలు అందుకుంటున్న రణభేరి అమ్మవారి చెంత ఆయన వంశపార్యం పర్య ప్రధానార్చకులుగా ఉన్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఉన్నట్టుండి ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు మదనపల్లికి తరలించారు అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రధానార్చకుడిగా నాగరాజా అందరికీ సుపరిచితుడు దీంతో ఆయన సొంత గ్రామం బొగ్గిటి వారి పల్లిలో విషాద ఛాయలు అలుము కొన్నాయి.

# కర్నూలులో వీఆర్వో ఆత్మహత్య ఘటన కలకలం..

**సూసైడ్ లేఖతో తీవ్ర ఉద్రిక్తత**

**వేధింపులు, విధుల ఒత్తిడే కారణమని ఆరోపణలు..**

**కలెక్టరేట్ వద్ద మృతదేహంతో ఆందోళన.. దర్యాప్తుకు డిమాండ్**





**క్ర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 6)**
కర్నూలు జిల్లాలో రెవెన్యూ శాఖలో చోటుచేసుకున్న వీఆర్వో ఆత్మహత్య ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. కర్నూలు అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో గ్రేడ్2 వీఆర్వోగా పనిచేస్తున్న ఎస్.ఎం.డి. మహమ్మద్ హుస్సేన్ బాషా తన నివాసం వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.
ఈ ఘటనకు సంబంధించిన సూసైడ్ లేఖ బయటకు రావడంతో వివాదం మరింత తీవ్రతరం అయింది. అందులో అధికారుల వేధింపులు, అధిక పని ఒత్తిడే తన మరణానికి కారణమని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో ఉద్యోగ వర్గాలు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
మృతదేహాన్ని కుటుంబ సభ్యులు, సహచర వీఆర్వోలు, రెవెన్యూ ఉద్యోగులు కలెక్టరేట్‌కు తీసుకువచ్చి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద నినాదాలు చేశారు.
పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఆందోళనకారులను అడ్డుకున్నారు.
కొందరు ఆందోళనకారులు కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు.



మృతుడి కుటుంబ సభ్యులు అనారోగ్యం ఉన్నప్పటికీ ఆయనకు బీఎల్‌వో విధులు అప్పగించారని, అదనపు పని ఒత్తిడే ఆత్మహత్యకు కారణమని ఆరోపిస్తున్నారు. అలాగే కర్నూలు అర్బన్ తాసిల్దార్‌పై కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**దర్యాప్తు కొనసాగుతుంది**
ఆత్మహత్యకు గల అసలు కారణాలపై పోలీసులు, జిల్లా యంత్రాంగం విచారణ ప్రారంభించనున్నారు. సూసైడ్ లేఖలో పేర్కొన్న ఆరోపణలు ఎంతవరకు నిజమన్న అంశం దర్యాప్తులో తేలనుంది. అధికారిక నివేదిక వెలువడే వరకు అన్ని విషయాలు పరిశీలనలోనే ఉంటాయని అధికారులు తెలిపారు.

# జలధార - జలహారతి పనుల ద్వారా భూగర్భ జలాల పెరుగుదల స్పష్టంగా నమోదయ్యేలా చర్యలు

**నీటి మట్టాల కచ్చితమైన కొలతలకు ప్రత్యేక పరికరాలు, శిక్షణ కార్యక్రమాలు**

**జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని అధికారులకు కలెక్టర్ రాజకుమారి ఆదేశం**

**నంద్యాల బ్యూరో, జూన్ 06( రిపబ్లిక్ న్యూస్):**
జలధార జలహారతి కార్యక్రమాల ద్వారా జిల్లాలో భూగర్భ జలాల పెరుగుదల స్పష్టంగా ప్రతిబింబించేలా క్షేత్రస్థాయిలో కచ్చితమైన కొలతలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నీటి మట్టాల కొలతలు, డేటా నమోదు, జలదూత్ యాప్ వినియోగంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి సంబంధిత వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేకంగా ఒక చిన్న పరికరాన్ని రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. సాంకేతిక సహాయకులు సేకరించే డేటాను సంబంధిత అధికారులందరితో తప్పనిసరిగా పంచుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలధార, జలహారతి కార్యక్రమాల అమలులో జిల్లాల మధ్య తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో, జిల్లాలో నీటి నిల్వ సామర్థ్యం ఎంత మేరకు పెరిగిందనే అంశాన్ని ముఖ్యమంత్రి నేరుగా సమీక్షిస్తున్నారని పేర్కొన్నారు. పనులు వేగవంతంగా పూర్తి కావడం కోసం ప్రతి రెండు రోజులకు ఒకసారి ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ పురోగతిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానాన్ని ఒక ఉత్తమ ఆచరణ (బెస్ట్ ప్రాక్టీస్)గా అమలు చేస్తున్నామని, దీని ద్వారా జిల్లాకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భూగర్భ జల శాఖ అధికారి రఘురాం మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న 119 పీజోమీటర్లు మొత్తం జిల్లాలోని భూగర్భ జలాల స్థితిని పూర్తిస్థాయిలో అంచనా వేయడానికి సరిపోవడం లేదన్నారు. జలధార – జలహారతి కార్యక్రమం కింద దాదాపు అన్ని గ్రామాల్లో




నీటి సంరక్షణ పనులు, 330 చెరువుల పునరుద్ధరణ చేపట్టిన నేపథ్యంలో వాటి ప్రభావాన్ని కచ్చితంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నీటి మట్టాల కొలతల్లో ఖచ్చితత్వం సాధించేందుకు ఫీల్డ్ లెవల్, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు దశల్లో ప్రాక్టికల్ శిక్షణ అందించామని చెప్పారు. జిల్లా కలెక్టర్ సహకారంతో నిధులు మంజూరు చేయించి 50 మీటర్ల పొడవు గల 90 మెజరింగ్ టేపులను కొనుగోలు చేసి మండలాలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అలాగే సిబ్బంది వద్ద ఉన్న 30 మీటర్ల టేపుల వినియోగానికి కూడా తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో జలదూత్ యాప్‌లో నమోదు చేసిన కొలతల్లో గణనీయమైన వ్యత్యాసాలు గుర్తించినందున, భవిష్యత్తులో ఎటువంటి పొరపాట్లు లేకుండా నీటి మట్టాలను ఎలా కొలవాలో శిక్షణలో ప్రత్యేకంగా వివరించామని తెలిపారు. గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్ బోర్ బావులు, అలాగే క్షేత్రస్థాయిలో గుర్తించిన ఓపెన్ బోర్ బావుల్లో ఈ టేపుల ద్వారా కచ్చితమైన నీటి మట్టాలను నమోదు చేయాలని సూచించారు. జలధార – జలహారతి కార్యక్రమంలో నంద్యాల జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలపాలన్నారు. డ్వామా పీడీ సూర్యనారాయణ మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బందికి నీటి మట్టాల కొలతలు తీసే విధానం, వాటిని జలదూత్ యాప్‌లో అప్‌లోడ్ చేసే ప్రక్రియపై సమగ్ర శిక్షణ అందించినట్లు తెలిపారు. నీటి మట్టాలను మాన్యువల్‌గా కొలిచేందుకు జిల్లా కలెక్టర్ ఒక్కొక్కటి రూ.600 విలువైన మెజర్‌మెంట్ టేపులను మంజూరు చేసి టెక్నికల్ అసిస్టెంట్లకు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. జిల్లాలో పీజోమీటర్లు పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉండటంతో ప్రతి గ్రామంలోని భూగర్భ జలాల స్థితిని తెలుసుకోవడం కష్టమవుతోందన్నారు. ఈ నేపథ్యంలో మెజర్‌మెంట్ టేపుల ద్వారా గ్రామాల వారీగా నీటి మట్టాలను కచ్చితంగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమాచారం ఆధారంగా వివిధ సీజన్లలో భూగర్భ జలాలు ఎంత మేరకు పెరిగాయి లేదా తగ్గాయి, అందుకు గల కారణాలు ఏమిటి అనే అంశాలపై శాస్త్రీయ విశ్లేషణ చేయడానికి వీలుంటుందని వివరించారు. అనంతరం కలెక్టర్ ఫీల్డ్ లెవల్, టెక్నికల్ అసిస్టెంట్లకు మెజరింగ్ టేపులను పంపిణీ చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ప్రతిభ వికాసానికి గ్రంథాలయాలు దోహదం

### కళాశాల మాజీ ప్రిన్సిపల్ పతికి రమేష్

**అనంతపురం / పెద్దపప్పూరు, జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్ ):** విద్యార్థుల్లో జ్ఞాన వికాసం, పఠనాసక్తి పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ప్రముఖ రచయిత, ఎస్ఎస్‌బీఎన్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ పతికి రమేష్ నారాయణ అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో 40 రోజులపాటు నిర్వహించిన సమ్మర్ ఓరియంటేషన్ (వేసవి విజ్ఞాన శిక్షణ) కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ నారాయణ మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ, లక్ష్యసాధన అలవర్చుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్ విజయాలకు



బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. రిసోర్స్ పర్సన్ అశోక్ రాయల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాల పెంపొందనకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. గ్రంథాలయాధికారిణి కె. చంద్రకళ మాట్లాడుతూ



సమ్మర్ ఓరియంటేషన్ ద్వారా విద్యార్థుల్లో జ్ఞాన వికాసం, పఠనాసక్తి, సృజనాత్మకత పెరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రంథాలయాధికారిణి చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీసీఐ అండర్-16 శిబిరం ముగింపు

### యువ క్రికెటర్లకు నెల రోజుల ప్రత్యేక శిక్షణ -ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్ సౌకర్యాలపై కోచ్‌ల ప్రశంసలు





**అనంతపురం స్పోర్ట్స్ , జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్):** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-16 టీమ్-సీ కోచింగ్ క్యాంప్ శనివారం అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో విజయవంతంగా ముగిసింది. మే 11 నుంచి జూన్ 06 వరకు సాగిన ఈ శిబిరంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన ప్రతిభావంతులైన యువ క్రికెటర్లు పాల్గొన్నారు. ప్రధాన కోచ్ హేమ్ జోషిపురా నేతృత్వంలో ఫాస్ట్ బౌలింగ్ కోచ్ పర్వీందర్ అవానా, స్పిన్ బౌలింగ్ కోచ్ వీవీవీ అప్పారావు, ఫీల్డింగ్ కోచ్ రోనాల్డ్ రాయ్ రోడ్రిగ్స్, ఫిజియోథెరపిస్టులు మగన్ సింగ్ చౌహాన్, కీగన్ మెనెజెస్, ఎస్ అండ్ సీ కోచ్‌లు వైభవ్ గోస్వామి, కలైసెల్వన్ తదితరులు ఆటగాళ్లకు ప్రత్యేక శిక్షణ అందించారు.

శిబిరంలో భాగంగా ఆటగాళ్ల ఫిట్‌నెస్, మెడికల్ పరీక్షలతో పాటు నైపుణ్యాభివృద్ధి సెషన్లు, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా ప్రాక్టీస్ కార్యక్రమాలను పూర్తి చేశారు.

**భవిష్యత్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలి**

ఈ సందర్భంగా ఏసీఏ క్రికెట్ ఆపరేషన్స్ మేనేజర్ మాంచో ఫెర్రర్ మాట్లాడుతూ శిబిరంలో పాల్గొన్న ఆటగాళ్లు భవిష్యత్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నిపుణులైన కోచ్‌లు, సహాయక సిబ్బంది అందించిన మార్గదర్శకాలు యువ క్రికెటర్ల కెరీర్‌కు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రధాన కోచ్ హేమ్ జోషిపురా మాట్లాడుతూ అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లోని అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు శిబిరాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించాయని తెలిపారు. బీసీసీఐ, ఏసీఏ, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ (ఏడీసీఏ), ఆర్డీటీ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఆపరేషన్స్ మేనేజర్ జ్యోతికుమార్, క్యూరేటర్ మధు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# రూ.6.04 కోట్లు సీఎంఆర్ఎఫ్ సాయం

### 8 మందికి రూ.12.56 లక్షల చెక్కుల పంపిణీ

**అనంతపురం సంక్షేమం, జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన 596 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.6.04 కోట్లు మంజూరయ్యాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 8 మంది లబ్ధిదారులకు రూ.12.56 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య



రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తోందని పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోనే రెండేళ్ల వ్యవధిలో 596 మందికి రూ.6.04 కోట్ల సాయం అందించినట్లు వెల్లడించారు. గత ఐదేళ్ల పాలనలో ఎంతమందికి, ఎంత మేరకు సాయం చేశారో ప్రజలకు వివరించగలరా అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

### ఆర్డీవో వసంత బాబు డిఎస్పి రవి బాబు

**అనంతపురం / కళ్యాణదుర్గం క్రైమ్, జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్ ):** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం. డివిజన్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో వసంత్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ఎస్సీ ఎస్టీ సబ్ డివిజనల్ విజిలెన్స్ కమిటీ సమావేశానికి డిఎస్పి రవిబాబు ఇన్చార్జి డిఎల్డిఓ కొండన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పోలీస్ రెవెన్యూ విభాగాల సమన్వయంతో పనిచేసి ఎస్సీ ఎస్టీ వర్గాలపై నమోదైన కేసుల్లో ఆలస్యం కాకుండా సత్వర న్యాయం అందించాలన్నారు సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు విష్పక్షపాతంగా విచారణ చేసి కేసులు నమోదు చేయాలన్నారు ఎఫ్ ఐ ఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేసేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన అధికారుల దృష్టికి తీసుకురావాలని డివిఎంసి కమిటీ సభ్యులకు సూచించారు. మండలం డివిజన్ స్థాయిలో ప్రతినెల క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ డే నిర్వహించాలన్నారు.

**రూ.12 లక్షల 55 వేల రూపాయలు బాధితులు అకౌంట్లో జమ**

డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ ఎస్టి అట్రాసిటీ



ప్రజలకు సంబంధించి ఎలాంటి పక్షపాతం జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే నమోదైన అండర్ ట్రయల్ కేసులు వాటి పరిష్కారం కొరకు తీసుకోవలసిన చర్యలపై పోలీసులు, డీవీఎంసీ సభ్యులతో సమీక్షించామన్నారు.. డివిఎంసి సభ్యులు మోహన్ మాట్లాడుతూ ఈ మూడు నెలల కాల వ్యవధిలో 9 అట్రాసిటీ కేసులనమోదు అయ్యాయని బాధితులకు రూ.12 లక్షల 55 వేల రూపాయలు బాధితులు అకౌంట్లో జమ అయ్యాయని సివిల్ రైట్స్ డే ప్రతినెల ప్రతి మండలంలో సక్రమంగా జరుగుతున్నాయని తెలియజేశారు. సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాలలో మొహరం పండుగ సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవిబాబు ఏ ఎస్ డబ్ల్యూ ఓ రామ్మోహన్ ఇన్చార్జ్ డి ఎల్ డి ఓ కొండన్న ఇన్చార్జ్ ఎంపీడీవో రంగనాయకులు అన్ని మండలాల తాసిల్దారులు ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు డివిఎంసి సభ్యులు మోహన్ రామాంజనేయులు, కళ్యాణదుర్గం ఎంపిపి మారుతమ్మ జడ్పిటిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజమే లక్ష్యం

### జేఎన్‌టీయూలో అవగాహన కార్యక్రమం




**అనంతపురం జేఎన్టీయూ, జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్):** పొగాకు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు రావాలని జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం జేఎన్‌టీయూ క్రీడా మైదానంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి**

ఈ సందర్భంగా బి. శ్రీరాములు మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వంటి అనేక ప్రాణాంతక వ్యాధులు వస్తాయని తెలిపారు. ముఖ్యంగా యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. పొగాకు వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది, జేఎన్‌టీయూ అధ్యాపకులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, పోస్టల్, బ్యాంకింగ్, ఎలక్ట్రికల్, ఫోటో స్టూడియో, ఫైనాన్స్ విభాగాలకు చెందిన ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంకారావు, ఆంజనేయులు, శ్రీనివాసులు, విజయ్, ప్రకాష్, జగన్, కిషోర్, శివశంకర్, జయపాల్, నాని, రాజానాయక్, సుధాకర్, బబ్లు, రామాంజినేయులు, సురేష్, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టపర్తికి చేరుకున్న వెనిజులా ఉపాధ్యక్షురాలు

### ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్):** వెనిజులా దేశ ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ శనివారం ప్రత్యేక విమానంలో శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనా యంత్రాంగం ఆమెకు ఘన స్వాగతం పలికింది. విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అదనపు ఎస్పీ అంకిత సురానా, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే. రత్నాకర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణతో పాటు ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి, నూతన వస్త్రాలతో సాదరంగా ఆహ్వానించారు. వైస్ ప్రెసిడెంట్ పర్యటన నేపథ్యంలో విమానాశ్రయ ప్రాంగణంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముషాకీన్ రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటుకు శ్రీకారం

### విజయవాడలో మహాసభ నిర్వహణకు తీర్మానం






**శ్రీ సత్య సాయి / పెనుగొండ, జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్‌లో ముషాకీన్ రాష్ట్ర కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి, విజయవాడలో భారీ బహిరంగ మహాసభ నిర్వహించాలని రాష్ట్రంలోని దర్గా మతపెద్దలు తీర్మానించారు. సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో నిర్వహించిన బాబా ఫక్రుద్దీన్ షా ఆలే ఉరుసు సందర్భంగా జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. హజరత్ తాజ్ బాబా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కొండపల్లి బాబా అల్తాఫ్, రాష్ట్ర ముతవల్లీల సంఘం అధ్యక్షుడు కె.ఎం. షకీల్ షఫీ, తెనాలి హజరత్ నిజాం సాహెబ్, రాష్ట్ర ముతవల్లీల సంఘం కార్యదర్శి ఉబేదుల్లా సాహెబ్‌తో పాటు రాష్ట్రంలోని పలు దర్గాల సజాదే నషీన్‌లు, సూఫీలు, ముషాకీన్‌లు, మురీదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు అనంతరం జిల్లా స్థాయి కమిటీలను నియమించి సంస్థను మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అనంతరం అన్ని దర్గాల గురువులతో సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు నాయకులు తెలిపారు.

మత సామరస్యం, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణ, దర్గాల అభివృద్ధి, భక్తుల సంక్షేమం వంటి అంశాలను విజయవాడలో నిర్వహించే మహాసభలో ప్రధానంగా చర్చించనున్నట్లు వెల్లడించారు.


# రూ.6.04 కోట్లు సీఎంఆర్ఎఫ్ సాయం

### 8 మందికి రూ.12.56 లక్షల చెక్కుల పంపిణీ

**అనంతపురం సంక్షేమం, జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన 596 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.6.04 కోట్లు మంజూరయ్యాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 8 మంది లబ్ధిదారులకు రూ.12.56 లక్షల





విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తోందని పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోనే రెండేళ్ల వ్యవధిలో 596 మందికి రూ.6.04 కోట్ల సాయం అందించినట్లు వెల్లడించారు. గత ఐదేళ్ల పాలనలో ఎంతమందికి, ఎంత మేరకు సాయం చేశారో ప్రజలకు వివరించగలరా అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న కూటమి

## జూన్ 9న రాస్తారోకో జయప్రదం చేయండి.

**రైల్వేకోడూరు జూన్ 6 రిపబ్లిక్ న్యూస్.**

రాష్ట్ర ప్రజలపై ధరల మోత మోపి ప్రజల నడ్డి విరిచిన కూటమి ప్రభుత్వంపెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసనగా జూన్ 9న రాస్తారోకో ను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి

పి మురళి ప్రజలకు పిలుపునివ్వడం జరిగినది,రైల్వే కోడూరు పార్టీ కార్యాలయం లో శనివారం సిపిఐ పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి తుమ్మల కృష్ణ చైతన్య అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ కార్యదర్శి పి మురళి పాల్గొన్నారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం నాలుగు సార్లు డీజల్, పెట్రోల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరచింది. మే 15న పెట్రోల్, డీజిల్పై లీటర్కు రూ.3లు, మే 19న 90 పైసలు, 23న పెట్రోల్పై 87 పైసలు, డీజిల్పై 91 పైసలు, 25న పెట్రోల్పై 86 పైసలు, డీజిల్పై 83 పైసలు పెంచింది. వాణిజ్య గ్యాస్ ధరను భారీగా పెంచి చిన్న వ్యాపారుల జీవితాలను వీధుల్లోకి నెట్టిందన్నారు ఇంతటితో ఈ భారల మోత ఆగిందనుకుంటే పొరపాటే. లీటర్



పెట్రోల్, డీజిల్పై రూ.30 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మోడీ ప్రభుత్వం తన 12 సంవత్సరాల పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని సాకుగా చూపి ప్రజలపై కోలుకోలేని విధంగా దెబ్బతీస్తుంది. ఈ ఖరీఫ్ సీజన్లో ఎరువుల ధరలు భారీగా పెరగడంతో పాటు కొరత తీవ్రమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇరాన్ యుద్ధంవల్ల చమురు, ఎరువుల కొరత ఏర్పడిన మాట వాస్తవం. అందుకు కారకులు అమెరికా, ఇజ్రాయిల్ దేశాధినేతలు. ఆ నేతలకు మన దేశ ప్రధాని మోడీ గట్టి స్నేహితుడు. దేశ ఆర్థికవ్యవస్థకు తీవ్ర నష్టం చేస్తున్న ఈ యుద్ధాన్ని ఆపమని మాత్రం ఆ స్నేహితులను కోరడంలేదు. మరోవైపు పొదుపు పేరుతో సంక్షేమ పథకాలను, ఉపాధి హామీ పథకానికి నిధులను, రైతులకు ఇస్తున్న ఎరువులు, విత్తనాల సబ్సిడీలను తగ్గించడం లేదా రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. బిజెపి కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని జూన్ 9న రాష్ట్రవ్యాపితంగా రాస్తారోకోలు చేయాలని వామపక్ష పార్టీలు ప్రజలకు పిలుపునిస్తున్నాయి.

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, నిరంకుశ చర్యలను వ్యతిరేకించాలని కోరుతున్నాము

ఈ కార్యక్రమంలో

ా ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య.ఏఐటియుసి నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు టి రాధాకృష్ణ ఎం గంగాధర్. పోకూరు మురళి ఏపీ ఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ. నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు శ వ ా వ ం క ్ ృ ష ్ణ దే వ ా . యానాదయ్య.మండల పార్టీ కార్యదర్శులు దార్ల రాజశేఖర్. చింతలపూరి నాగమ్మ. జి ఆదినారాయణ. వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి ఎం జయరామయ్య

డి హెచ్ పి యస్ నాయకులు మోడీ శివయ్య లక్ష్మీనారాయణ. ఏరియా కౌన్సిల్ సభ్యులు తిప్పన ప్రసాద్. కే నరసింహులు పాల్గొన్నారు.

# కర్నూలునగర శివారు కాలనీలలో ప్రతిరోజు మంచినీరు వదలాలి అలాగే మురుగు నీరు పోవడానికి కాలువలు సిసిరోడ్లు నిర్మించాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూలు నగర సహాయకార్యదర్శిదంభోళంశ్రీనివాసరావుడిమాండ్

**కర్నూలు ప్రతినిధి, జూన్ 6 (రిపబ్లిక్ న్యూస్)**

శనివారం రోజు కర్నూలు నగరంలో వివిధ వార్డులలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచార ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగినది, ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభోలం శ్రీనివాసరావు ఈ విధంగా అన్నారు,కర్నూలు నగరం ఇప్పటికే 52 వార్డులు ఉన్నయి మరి ఇప్పుడు 68 వార్డులుగా విస్తరిస్తుంది. నగర శివారు కాలనీలలో రెండు రోజులకొకసారి మూడు రోజులకు ఒకసారి మంచినీళ్లు వస్తున్నాయి ఈ సమస్య పరిష్కారం కావాలంటే మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని దాని ద్వారా కర్నూలు శివారు వార్డులలో మరియు కర్నూలు నగరానికి మంచినీటి సమస్య పరిష్కారం దొరుకుతుందని అన్నారు.



అలాగే నగరంలో చిన్నపాటి వర్షం పడితే చాలు రోడ్లన్నీ కూడా జలమాయమై పోతున్నాయిఅని 29వ వార్డులో సాయినాథ్ నగర్ సప్తగిరి కాలనీ బాలాజీ నగర్ మురికినీటి కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలనఉన్న ఇక్కడ మురుగునీరు పోవడానికి కాలువలు లేక సప్తగిరి కాలనీ లో ప్రతి ఇంటి పక్కన చాలామంది గుంతలు తీసుకొని ఆ గుంతల్లో మురుగునీరు చేరే విధంగా చేసుకున్నారు ఇక్కడ సుమారు 100 కుటుంబాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారుఅని అన్నారు ఈ కాలనీ ప్రజలు సక్రమంగా పన్నులు కడుతున్నారు కనుక ఇక్కడ మురుగునీరు పోవడానికి మురుగు కాలువలు వెంటనే నిర్మించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు

ఈ ప్రచార ఆందోళన కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు విశ్వరూ కృష్ణారెడ్డి

చీ ఆంజనేయులు రబియా గిడ్డయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు

# మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు దాతృత్వం

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

నెలల తరబడిగా గ్రామస్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను తన సొంత నిధులతో తాగు నీటి బోరు వేయించి పరిష్కరించారు. నీరు పుష్కలంగా పడడంతో స్థానిక గిరిజన ప్రజలు గ్రామస్థులు ఇక నీటి సమస్య తీరిందం టూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే...చిన్న శంకరంపేట మండలం లికోరివిపల్లి తాండ, మాందాపూర్, పట్టి గడ్డ తండాలలో(మీరూ) ద్వారా తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన నూతన బోరు మోటార్లను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. చిన్న శంకరంపేట మండలం మండలం కోరివిపల్లి తాండ, మాందాపూర్, పట్టి గడ్డ తండాలలో గిరిజనులకు తాగునీటి సమస్య నెలకొన్న సందర్భంలో. బోరులో నీరు రావడం నిలిచిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల గ్రామస్థులు నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి తన సొంత నిధులతో గ్రామంలో తాగు నీటి





బోరు వేయించారు. నీరు పుష్కలంగా పడడంతో ఎమ్మెల్యే మైనంపల్లి పూజలు . నిర్వహించి ప్రారంభించారు తమ గ్రామంలో నెలకొన్న తీగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును స్థానికులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామం, తండా కూడా తాగునీటి సమస్యతో బాధపడకుండా చూడటమే నా లక్ష్యం. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎప్పుడూ ముందుంటాను" అని అన్నారు.వేసవిలో తండాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని వెంటనే సొంత నిధులతో బోరు మోటార్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.బోరు మోటార్ల ప్రారంభంతో స్థానిక గిరిజన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య తీర్చినందుకు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, , అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మరో రెండు రోజుల్లో రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య ఆర్టిసి బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తగిన చర్యలు

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను అదేశించారు.

శనివారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు

ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లి డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డి ఎం సివిల్ సప్లై నిత్యానంద్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ నగేష్, హాజరయ్యారు.జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు.జూన్ 9వ



తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంజిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.

నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి




అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, డీసీఓ కరుణ, ఏసిపి భీం శర్మ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు

### -మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శనివారం లిచిన్న శంకరంపేట్ మండలంలోరాదేశాం ఫంక్షన్ హాల్లో మండలంలోని లబ్ధిదారులకు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మొత్తం 115 మంది లబ్ధిదారులకు రూ.1,05,12,480/- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులందరూ ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ నగేష్ శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీల లోని షుగర్ ఫ్యాక్టరీలో ధాన్యం అన్లోడింగ్ను ఆర్డీవో తహసిల్దార్ తో కలిసి పరిశీలించారు.

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు, ధాన్యం దిగుమతిలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇన్చార్జ్లను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల నుండి ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.



అదేవిధంగా ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని, ఎటువంటి ఆలస్యం లేకుండా డేటా నమోదు ప్రక్రియను వేగంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా సేవలు అందించాలని ఆయన సూచించారు.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

జిల్లా వ్యాప్తంగా 80,391 మంది రైతుల నుంచి 3,67,685,080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,62,363 మంది రైతుల అకౌంట్లో 664,67 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి

జిల్లా వ్యాప్తంగా 256 కొనుగోలు కేంద్రాలు మూసివేత

ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.



జిల్లా వ్యాప్తంగా 80,391 మంది రైతుల నుంచి 3,67,685,080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,62,363 మంది రైతుల అకౌంట్లో 664,67 కోట్ల రూపాయలు చెల్లింపు చేశామన్నారు.జిల్లా వ్యాప్తంగా 256 కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు శని వారం ఒక ప్రకటన తెలిపారు. రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# ఆందోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు ఓటరు జాబితా సవరణ సన్నాహక సమావేశం




**ఆందోల్ పతినిధి జూన్ 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

వట్టిపల్లి మండలం కేంద్రం లోని గురుకృప ఫంక్షన్ హాల్ లో ఆందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ చంటి క్రాంతి కిరణ్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా గా హాజరైన ఆందోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ పట్నం మాణిక్యం గారు మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నారాయణఖేడ్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ శ్రీ పట్లోల్ల జైపాల్ రెడ్డి గారు మరియు ఆయా మండలాలకు సంబంధించిన కోఆర్డినేటర్లూ మరియు కార్యకర్తలు సోషల్ మీడియా వారియర్స్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు ఈ పాల్గొన్నారు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు విజయవంతం చేయాలి అని తెలియజేశారు ప్రతి ఒక కార్యకర్త ప్రతి గులాబీ సైనికుడు నేను కేసీఆర్ అని అనుకోని పనిచేయాలి

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామానికి నిధులు తీసుకురావడం కోసం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన నేరడు గుంట సర్పంచ్ సాయికుమార్

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 6 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి గౌరవ మంత్రివర్యులను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని పలు అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం మరియు ఇతర ప్రజా అవసరాలపై వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామ ప్రజల అవసరాలను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి, గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మరియు పరిపాలనా సహకారం అందించాలని కోరడం జరిగింది. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేయగా, మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# జిల్లా సమగ్ర అభివృద్ధికి సమన్వయ చర్యలు కొనసాగుతున్నాయి

**- జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**మీడియా ప్రతినిధులతో సహృద్భావ సమావేశంలో అభివృద్ధి, వ్యవసాయం, పరిశ్రమలు, సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ సమగ్ర వివరణ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 6)**

జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రంగాల్లో సమన్వయ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. కలెక్టరేట్‌లో మీడియా ప్రతినిధులతో జరిగిన సహృద్భావ సమావేశంలో ఆమె జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. వాతావరణ శాఖ నిపుణుల అంచనాల ప్రకారం ఎల్నినో ప్రభావం లేకుండా జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి, త్రాగు మరియు సాగునీటి సమస్యలు లేకుండా ఉండాలని ఆకాంక్షించారు.

జలధారజలహారతి కార్యక్రమం కింద వీబీజీ రామ్‌జీ సమన్వయంతో చెరువుల పూడికతీత, నీటి సంరక్షణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పెంపుతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థల సహకారంతో 14 యంత్రాల ద్వారా 27 చెరువుల పూడికతీత పూర్తయిందని తెలిపారు.

ఓర్వకల్లు నోడ్ ద్వారా పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక కృషి జరుగుతోందని, ఆలూరుఆస్పరి ప్రాంతాల్లో విండ్ మరియు సోలార్ ప్రాజెక్టులు, ఆదోని ప్రాంతంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

బాల్యవివాహాల నివారణ, వలసల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్న కలెక్టర్, ఈ ఏడాది సీజనల్ హాస్టళ్లను ముందుగానే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాను పూర్తిగా అక్షరాస్య జిల్లా గా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

హార్టికల్చర్ విస్తరణలో భాగంగా 20 వేల హెక్టార్ల అదనపు విస్తీర్ణం పెంపుకు కృషి జరుగుతోందని, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. గత ఏడాది మంచి వర్షాల కారణంగా 89 శాతం పంట విస్తీర్ణం పెరిగిందని తెలిపారు.

22ఏ చుక్కల భూముల విడుదలలో ఇప్పటివరకు 86 వేల ఎకరాలు విడుదల చేసినట్లు, మిగిలిన భూములపై ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. రైతులు, చిన్న తరహా పరిశ్రమలు, విద్యార్థులకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

నగరాలు, మున్సిపాలిటీల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టామని, నదులుకాలువల్లో చెత్త వేయే అలవాటును ప్రజలు విడనాడాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటనారాయణమ్మ, సమాచార శాఖ డీడీ జయమ్మతో పాటు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు

# ఆర్థిక వృద్ధి రేటు లో మెదక్ జిల్లా దూసుకుపోతుంది

**గడిచిన ఆర్థిక సంవత్సరం లో 5607.28 కోట్ల రుణాల పంపిణ**

**లక్ష్య సాధన లో 85.05 శాతం పూర్తి**

**రైతులకు, మహిళా సంఘాలకు పెద్దపీట.**

**పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి.**

**మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశం.**



**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 6( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

గడిచిన ఆర్థిక సంవత్సరంలో 5607.28 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేసినట్లు .లక్ష్య సాధన లో 85.05 శాతం పూర్తి చేసినట్లు జిల్లా ఆర్థిక వృద్ధి రేటు లొ మెదక్ జిల్లా దూసుకుపోతుందని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.

శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశం లో (ఞజజ/ఞా=జ) కన్వీనర్ నాణవీ బాపూజీ వివిధ బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందడంలో బ్యాంకులు పాత్ర అత్యంత కీలకం అని గత ఏడాది నిర్దేశించిన లక్ష్యంలో 85.05 శాతం పూర్తి చేయడం బ్యాంకర్ల పనితీరును అర్థం పడుతుంది అని వ్యవసాయం స్వయం సహాయక సంఘాలు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగాల కు ప్రాధాన్యత నేస్తూ పంపిణీ చేసిన ఈ రుణాలు జిల్లాలో ఆర్థిక స్వాలంబనకు దోహదపడుతున్నాయి అని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం లాగానే ఈ ఆర్థిక సంవత్సరం కూడా బ్యాంకర్లు మరియు జిల్లా అధికారులు సమన్వయం తో పనిచేసి 100% రుణ లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు.రైతులు తమ పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకొనేలా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు నిర్వహించాలని ఆదేశించారు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా అందించే రుణాల దరఖాస్తులను పెండింగ్లో పెట్టకుండా త్వరగా పరిష్కరించాలని సూచించారు యువతకు ఉపాధి కల్పించే పీఎం ఈజీపి పీఎం విశ్వకర్మ వంటి పథకాలపై బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

రికవరీపై శ్రద్ధ వహించాలిలి రుణాలు ఇవ్వడమే కాకుండా ఇచ్చిన రుణాలు సకాలంలో తిరిగి వసూలు అయ్యేలా చూడాలని అధికారులకు ఆయన ఆదేశించారు స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను వ్యాపారుల అభివృద్ధికి వాడుకోవాలని సకాలంలో చెల్లించి బ్యాంకు స్తంబంధాలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు

అంతకుముందునూణవీ బాపూజీ గణాంకాలను వెల్లడించారు. జిల్లా ఆర్థిక వృద్ధి రేటు లొ మెదక్ జిల్లా దూసుకుపోతుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం లొ నిర్దేశించుకున్న రుణ లక్ష్యాలను చేరుకోవడంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేశాయని. 12 నెలల కాలంలోనే (ఏప్రిల్ 2025 నుండి మార్చి 2026 ) రూపాయలు 5607.28 కోట్ల రూపాయలు వివిధ రంగాలకు వివిధ రంగాలకు మంజూరు చేయడం మంజూరు చేయడం గమనర్హం అని, జిల్లా స్థాయి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశం లో (ఞజజ/ఞా=జ) కన్వీనర్ నాణవీ బాపూజీ గారు ఈ గణాంకాలను వెల్లడించారు.

రంగాల వారీగా రుణాల పంపిణీ తీరు మంజూరైన నిధులు వ్యవసాయం అనుబంధ రంగాలు - 3580.08 కోట్లు. మీవీజు రంగం. - 462.17 కొట్లు,నాం+ మహిళా సంఘాలు- 539.28 కోట్లు, గృహ రుణాలు. - 25.7 కోట్లు, విద్య రుణాలు. - 3.4 కోట్లు. ఇతర రంగాల మొత్తం -1403.39 కోట్లు.లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న మోసాల దృశ్య వినియోగదారులకు భద్రత కల్పించేందుకు కేవైసీ సురక్షిత బ్యాంకింగ్ కు మీ తొలి అడుగు పేరుతో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు పాత ఖాతాలో పేరుకుపోయిన లేదా క్లైమ్ చేయని డిపాజిట్ల వివరాలను తెలుసుకోవడానికి గూగుల్ ఉద్గం పోర్టలను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతాదారుల ఆధార్ పాన్ కార్డులతో తమ ఖాతాలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో , ఆర్బిఐ ప్రతినిధి శ్రీనివాస్ ,ఎల్ డి ఎం బాపూజీ నాబార్డ్ డీడీఎం కృష్ణ చైతన్య వివిధ బ్యాంకులో ఏజీఎంలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్తు కోసం కిషోరి వికాసం



**ఎమ్మిగనూరు, జూన్, 6,(రిపబ్లిక్ న్యూస్ ):**

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మే1 నుంచి జూన్ 9వ తేదీ వరకు కిషోరి బాలికలకు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతున్నాయి.అందులో భాగంగా నందవరం మండలం హాలహార్వి గ్రామం అంగన్వాడి కేంద్రం - 4 లో కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది.అయితే 11వ రోజు భాగంగా పొగాకు,మద్యం,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా సోషియల్ వర్కర్ యన్ నరసింహులు మాట్లాడుతూ యువత ముఖ్యంగా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.ఇలాంటి నిషేధిత మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల తమ బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు.ఈ మాదక ద్రవ్యాల మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దని ప్రస్తుతం గంజాయి, బ్రౌన్ షుగర్,హీరయన్ ,కోకోయిన్ తదితర మాదకద్రవాలకు బానిసలై కొంతమంది యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా ఇలాంటి మాదక ద్రవ్యాలకు బానిసలై నిరంతరము వాటిని వాడే కొద్ది శరీరంలోని ఇతర వ్యవస్థల పైన దుష్ప్రభావాలు చూపుతాయి.మరియు శరీరంలోని ప్రధాన అవయవాలైన గుండె,మెదుడు లివర్,ఊపిరితిత్తులు వాటి పనితీరును మందగిచ్చేటట్లు చేసి చివరకు చనిపోయే వరకు దారితీస్తాయన్నారు.ఆశా కార్యకర్త లలిత మాట్లాడుతూ కిశోర బాలికలు వ్యక్తిగత ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఎదుగుదలకు అనుగుణంగా నిత్యజీవితంలో మంచి పౌష్టిక ఆహారము మరియు సమతుల్య ఆహారము తీసుకోవడం వల్ల రక్తహీనతకు దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బి లక్ష్మీదేవి,ఏ జయంతి,బి లలిత మరియు ఆశ కార్యకర్త పి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూక సరోజమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ టూరిజం డైరెక్టర్.



**రైల్వే కోడూరు జూన్ 6 రిపబ్లిక్ న్యూస్.**

మండల కేంద్రం ఓబులవారిపల్లె లోని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు నూక రామిరెడ్డి సతీమణి నూక సరోజమ్మ శనివారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మాజీ టూరిజం శాఖ డైరెక్టర్, ఓబులవారిపల్లె మండలం వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఆమె కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు సతివియోగం పొందిన నూక రామిరెడ్డిని ప్రత్యేకంగా కలిసి ఓదార్చారు, అలాగే ఓబులవారిపల్లి మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ గంగన్న గారి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు మాజీ సర్పంచ్ నూక జైపాల్ రెడ్డి సరోజనమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు సరోజనమ్మ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాజనాలబండపై సత్యప్రమాణాలు -శనివారం పూజలు



**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 06 రిపబ్లిక్ న్యూస్**

అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని సత్యప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన రాజనాలబండ శనివారం భక్తులతో కిక్కిరిసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.పుంగనూరు మండలం నేకొంది గ్రామపంచాయతీ పరిధిలోని ఇటుక నెల్లూరు కి చెందిన వి శ్రీరాములు దొంగలించబడ్డ బావి మోటార్ తిరిగి లభించడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. అలాగే అన్నమయ్య జిల్లా కలకడ మండలంవెనుగొండ పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన రెడ్డప్ప గత 20 రోజుల క్రితం టమాటా నారు దొంగలించబడింది అని సత్తు ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండకు వచ్చి రసీదు కట్టి గ్రామ ప్రజలను ప్రమాణకానికి రావాలని కోరారు అయితే ఒక్కరోజు ముందుగానే రెడ్డప్ప పొలంలో టమోటా అన్నారు తిరిగి లభ్యమయింది వారు కూడా రాజన్నల బండ ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు స్వామి మహిమగా భావించారు.

## సంక్షేమం-సుపరిపాలన దిశగా రెండేళ్లు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం..

**సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం.....**

**నంద్యాల జనసేన పార్టీ నేత మారాసు గురుబాబు**



**నంద్యాల జూ న్ 6( రిపబ్లిక్ న్యూస్) :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంక్షేమం--సుపరిపాలన దిశగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి నంద్యాల జనసేన పార్టీ నేత మారాసు గురుబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తుండగా,అన్నదాత సుఖీభవ పథకం కింద రైతు కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ పీఎం-కిసాన్ సాయంతో కలిపి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు వికలాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు.. వృద్ధాప్య పెన్షన్ను రూ.4 వేలకు, వికలాంగుల పెన్షన్ను రూ.6 వేలకు పెంచినట్లు తెలిపారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారని, పేదలు, కూలీల కోసం అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి రూ.5కే నాణ్యమైన భోజనం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మారాసు గురుబాబు పనిచేస్తుందన్నారు

# ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట ఏదీ ?

**జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** ఆర్థిక కుంభకోణాలు, మోసాలను పసిగట్టలేక పోతున్నారు. దేశంలో ఎవరు ఎలా దోచేస్తున్నారో గుర్తించడం లేదు. అధికారంలో ఉన్నవారిది ఒక రకమైన దోపిడీ, ఆర్థికంగా ఉన్నవారిది మరో రకమైన దోపిడీ అన్నట్లుగా కాలం నడుస్తోంది. అధికారంలో ఉండి ఆర్థిక మోసాలకు పాల్పడ్డ వారిని ఏమీ చేయడం లేదు. వారు అక్రమాలకు పాల్పడ్డట్లు రుజువులున్నా బోను ఎక్కించడం లేదు. తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా చేస్తున్న పనులపై నిఘా లేకుండా పోయింది. అజమాయిషీ లేదు. విచారణలు లేవు. తెలంగాణలో కాళేశ్వరం కథ కంచికి చేరింది. లక్షకోట్లు పెట్టి ఓ ప్రాజెక్ట్ కడితే అందులో అవతవకలు, ఆర్థిక మోసాలు జరిగాయన్న వారే దానిపై విచారణ జరిపించడం లేదు. ఇ- కార్ రేసులో నేరుగా విదేశీ సంస్థకు డబ్బులు చెల్లించినా కిమ్మనడం లేదు. ఎపిలో రుషికొండపై జగన్ ప్యాలెస్‌లు కట్టుకుంటే చర్యలు లేవు. మద్యం కుంభకోణానికి పాల్పడితే దిక్కులేదు. భూకుంభకోణ్యాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికే దేశంలో అనేక ఆర్థిక మోసాలు జరిగాయి. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ వంటివారు దేశం బయటనే ఉన్నారు. వారిపై ఎలాంటి చర్యలు లేవు. దేశంలో కొందరు బ్యాంకులకు ఎగనామం వేస్తున్నా పట్టింపు లేదు. ఇవన్నీ కూడా ఇతరకుల ఆదర్శంగా నిలుస్తున్నాయని భావించాలి. తాజాగా రాజేష్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ (ఆర్ఇఎల్) భారీ ఆర్థిక అరాచకం దేశంలోనే కాదు అంతర్జాతీయ కార్పొరేట్ రంగాన్ని షేక్ చేస్తోంది. ఇలాంటి వారు మోసం చేస్తున్నా..గుర్తించలేక పోయారు. ఎల్ఐసి లాంటి సంస్థ ఇందులో పెట్టుబడులు పెట్టి ఇప్పుడు భారీగా నష్టపోయింది. ఆర్థిక మోసాలను ఎంత చాకచక్యంగా చక్కబెట్టవచ్చో 'లక్కీ భాస్కర్' మూవీలో చూపించారు. 1980లనాటి షేర్ల స్కామ్ కింగ్ పిన్ బిగ్‌బుల్ హర్షద్ మెహతా షేర్ మార్కెట్‌ను ఎలా మోసం చేశడో గుర్తుండే ఉంటుంది. వ్యవస్థలోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకొంటున్న పలువురు భారీ అక్రమాలకు బరితెగిస్తున్నారు. వారి చేతుల్లో ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారు. సహారా ఇండియా, అగ్రిగోల్డ్, లీఫిన్ ఇండియా లాంటి సంస్థలు కూడా ఎంతగా మోసం చేశాయో చూసాం. ఇటీవల నల్లగొండ, కర్నూలు జిల్లాలో మైక్రో ఫైనాన్స్ మోసం బయటపడింది. అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం లేదు. చిట్టీల పేరుతో గ్రామాలు మొదలు పట్టణ్యాల వరకు కోట్లల్లో మోసలు చేస్తూనే ఉన్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ప్రముఖ బంగారం, ఆభరణాల దిగ్గజం ఆర్ఇఎల్ తన వాస్తవ ఆదాయాన్ని రూ.15.15 లక్షల కోట్లు అధికంగా చూపించి, తన షేర్ వాల్యూను భారీగా పెంచుకొని, మదుపరులను, అలాగే ప్రభుత్వ వ్యవస్థలను మోసగించినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని సెక్యూర్టీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా సెబి విచారిస్తే తప్ప వెలుగులోకి రాలేదు. ఆర్ఇఎల్ స్కాం దేశ కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద కుంభకోణంగా చెబుతున్నారు. ఇలాంటి స్కామే 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సత్యం కంపెనీలో జరిగింది. రూ.7,800 కోట్ల మేర కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌లో తేడా వచ్చింది. ఎక్కువ ఆదాయం చూపించి సత్యం




కంపెనీ షేర్ విలువను పెంచుకుందని ఆరోపణలొచ్చాయి. ఈ కేసులో సత్యం కంపెనీ అధినేత రామలింగరాజుకు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ అదానీ కంపెనీ ఆర్థిక మోసాలను ఆధారాలతో సహా 2003 జనవరిలో బయటపెట్టడం పెను సంచలనం అయింది. ఆదానీ గ్రూపు తమ షేర్ విలువను పెంచుకునేందుకు గ్రూపు ఆదాయాన్ని అధికంగా చూపించడంతోపాటు పలు ఆర్థిక అవకతవకలకు పాల్పడిందన్నది ప్రధాన అభియోగం. దాంతో అదానీ ఆర్థిక సామ్రాజ్యం రూ.లక్షల కోట్ల మేర పతనమైంది. తూతూ మంత్రంగా సెబి దర్యాప్తు సాగింది. చివరికి అదానీ గ్రూపుపై 'హిండెన్‌బర్గ్'వి ఆధారాల్లేని ఆరోపణలుగా కొట్టిపారేసింది. ఉదారవాద ఆర్థిక విధానాలే ఆర్థిక స్కాంలకు మూలం. ఓ సామాన్యుడు సెబీకి లేఖ రాయడం, అది విచరణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆర్ఇఎల్ కంపెనీ ప్రమోటర్, ప్రస్తుత ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన రాజేష్ మెహతాను సెక్యూర్టీస్ మార్కెట్ నుంచి తాత్కాలికంగా నిషేధించింది. ఆర్ఇఎల్ అక్రమాలను కేంద్ర ప్రభుత్వ సంస్థలుకానీ, నిఘా విభాగాలు కానీ గుర్తించలేకపోవడం వ్యవస్థీకృతంగా ఉన్న జాడ్యంగా చూడాలి. ఒక సాధారణ ఇన్వెస్టర్ 2025లో ఇ-మెయిల్‌లో చేసిన ఫిర్యాదుతో తీగ లాగితే డొంక కదిలింది. సెబి రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టినా, కంపెనీకి సంబంధించిన ఆడిట్ రిపోర్టులను చూపించమని పలు మార్లు నోటీసులిచ్చినా ఆర్ఇఎల్ యాజమాన్యం సహకరించలేదు. అందుకే సెబి ఆ సంస్థ స్కాంపై నివేదిక వెల్లడించాల్సి వచ్చింది. రార్పొరేట్ స్కాంలన్నింటిలో దండలో దారంలో కనిపించేది విదేశాల్లో ఆ సంస్థలు ఏర్పాటు చేసే అనుబంధ షెల్, సూట్‌కేస్ కంపెనీలు, వాటి ద్వారా ఈ దేశంలో అక్రమాలు. ఆర్ఇఎల్ కూడా అదే చేసింది. సిట్జర్లాండ్ నుంచి కథ నడిపించింది. ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫయినరీ 'వాల్కంబీ'ని 2015లో కొనుగోలు చేసింది. సంస్థ ఆదాయాన్ని రూ.వందల కోట్లను వేలు లక్షల కోట్లుగా తప్పుడు పద్ధతుల్లో చూపించింది. సంస్థ సి.ఎం.డి. రాజేష్ మెహతా తన వ్యక్తిగత ఖాతాలకు సంస్థ నిధులను భారీగా నిబంధనలకు విరుద్ధంగా మళ్లించారు. సంస్థలో కీలక స్థానాల్లో ఉన్న మరి కొంత మంది సైతం ఇదే పని చేశారు. ఈ కఠోర విషయాలను సెబినే వెల్లడించింది. కంపెనీ కార్పొరేట్ గవర్నెన్స్ లోపభూయిష్టంగా ఉందని ఇప్పుడు గుర్తించడం ప్రభుత్వ వ్యవస్థల పనితీరులో డొల్లతనానికి నిదర్శనం. ఇలాంటివి ఇంకా ఎన్ని జరుగుతున్నాయో తెలియదు. బయటపడితే తప్ప తెలుసుకోలేం. ప్రజలు అనేక విధాలుగా ఇప్పుడు మోసపోతున్నారు. ఈ క్రమంలో పకడ్బందీ చర్యలతో ఆర్థిక మోసాలకు కళ్లెం వేయాలి. కేవలం సైబర్ మోసాలే కాకుండా ఇలాంటి బడా మోసాలపైనా దృష్టి సారించాలి.

--------

# సహారా ఎడారిలో మృత్యు ఘోష

## నీళ్లు లేక 49మంది మృత్యువాత



**సహారా,జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** పశ్చిమాఫ్రికాలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. సహారా ఎడారిలో తాగేందుకు నీరు దొరక్క దాహంతో 49 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు ఆగిపోవడంతో వీరంతా కొన్ని రోజుల పాటు ఎడారిలో నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. నైజర్ దేశంలో ఈ దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నైజర్‌కు చెందిన కొంతమంది తమ బంధువులతో పండుగ చేసుకునేకుందుకు పక్కనే ఉన్న మాలి దేశానికి ట్రక్కులో బయల్దేరారు. ఆ వేడుక ముగించుకొని తిరిగివస్తుండగా.. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు అసమాకా అనే సరిహద్దు ప్రాంతానికి 80 కిలోమీటర్ల దూరంలో ఆగిపోయింది. అయితే, ఈ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండటంతో సాయం చేసేవారు దొరకలేదు. డ్రైవర్‌తో పాటు అందులోని ప్రయాణికులు ట్రక్కును మరమ్మతు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. దీంతో వారంతా కొన్ని రోజుల పాటు ఎడారిలోనే ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారి వద్ద ఉన్న నీటి నిల్వలు నిండుకున్నాయి. ఎడారిలో నీటి జాడ లేకపోవడంతో వారు దాహంతో అల్లాడిపోయారు. చివరకు ఇద్దరు వ్యక్తులు దాదాపు 50 కిలోమీటర్లకు పైగా కాలినడకన వెళ్లి నీరు తాగి అక్కడినుంచి అసమాకా పట్టణానికి చేరుకున్నారు. అక్కడ అధికారులను కలిసి విషయం చెప్పారు. అప్రమత్తమైన అధికారులు ఘటనా స్థలానికి చేరుకోగా.. హృదయ విదారక దృశ్యాలు కన్పించాయి. ట్రక్కు చుట్టూ డజన్ల కొద్దీ మృతదేహాలు కన్పించాయని అధికారులు తెలిపారు. విపరీతమైన వేడి, ఉక్కపోత, నీరు లేక 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. అయితే, ట్రక్కు ఆగిపోవడానికి కారణమేంటీ, వీరు ఎడారిలో ఎన్ని రోజులు చిక్కుకుపోయారన్న దానిపై స్పష్టత లేదు. సాధారణంగా ఈ ఎడారి జోన్ మీదుగా పౌరులు రాకపోకలు సాగించడం చాలా అరుదని స్థానిక అధికారులు వెల్లడించారు. ఎక్కువ ఆఫ్రికా దేశాల నుంచి యూరప్‌కు వలసవెళ్లేవారు ఈ మార్గాన్ని ఆశ్రయిస్తారని తెలిపారు. గతంలోనూ అనేక మంది ఇసుక వేడి, దాహం, ఆకలితో ఈ మార్గంలో ప్రాణాలు విడిచినట్లు గుర్తుచేసుకున్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ బస్సులో మంటలు... కిటికీల నుంచి దూకేసిన ప్రయాణికులు

**ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వద్ద తృటిలో తప్పిన భారీ ప్రమాదం**

**జగ్గయ్యపేట నుంచి విజయవాడ వెలుతున్న బస్సులో మంటలు**

**వెంటనే రోడ్డు పక్కన బస్సును ఆపేది అందరూ దిగిపోవాలంటూ కేకలు వేసిన డ్రైవర్**

**ప్రయాణికులందరూ కిటికీల నుంచి క్షణాల్లో దిగిపోయిన వైనం**




**విజయవాడ జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వద్ద ఈరోజు ఒక భారీ బస్సు ప్రమాదం తృటిలో తప్పింది. జగ్గయ్యపేట నుంచి విజయవాడ వైపు వెళు తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఒక పెద్ద ప్రాణనష్టం తప్పి, అందరూ సురక్షితంగా బయటపడ్డారు. బస్సు గొల్లపూడి ప్రాంతానికి చేరుకోగానే, ఇంజన్ నుంచి ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించాడు. వెంటనే అలర్ట్ అయిన ఆయన బస్సును రోడ్డు పక్కన ఆపి ప్రయాణికులను కిందకు దిగిపోవాల్సిందిగా గట్టిగా కేకలు వేశాడు. బస్సు తలుపు వైపు మంటలు వ్యాపించే ప్రమాదం ఉండటంతో... తీవ్ర ఆందోళనలో ఉన్న ప్రయాణికులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా బస్సు కిటికీల గుండా బయటకు దూకేశారు. ఒకరికొకరు సాయం చేసుకుంటూ అందరూ క్షణాల వ్యవధిలో బస్సు నుంచి సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని బస్సులో చెలరేగిన మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అటు అధికారులు, ఇటు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై ఆర్టీసీ, పోలీస్ అధికారులు స్పందిస్తూ... కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. బస్సులో మంటలు చెలరేగడానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, ఏదైనా మెకానికల్ ఫెయిల్యూర్ లేదా షార్ట్ సర్క్యూట్ లాంటి సాంకేతిక సమస్యల వల్ల ఈ ప్రమాదం జరిగిందా అనే కోణంలో వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన బిజెపి

**కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో దేశ సంపద**

**దిగజారుతున్న పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు**

**కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా 9న సిపిఎం దేశవ్యాప్త నిరసనలు**



**రాజమహేంద్రవరం,జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** దేశ ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన పేపర్ లీకేజీలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కులపై దాడులకు వ్యతిరేకంగా జూన్ 9న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎం తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఓ సమావేశం శనివారం సిపిఎం కార్యాలయంలో జువ్వల రాంబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి గా పాల్గొన్న వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, పేదలు మరియు మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుందని, కోట్లాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరుస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని, వివిధ ప్రవేశ, ఉద్యోగ పరీక్షల్లో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు పరీక్షా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీశాయని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాలపాటు శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి విస్తృత ఐక్య పోరాటాలు అవసరమని అన్నారు. ప్రజల జీవన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ప్రజల అసలు సమస్యలైన ఉపాధి, విద్య, వైద్యం, ధరల నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్ మాట్లాడుతూ ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 9న నిర్వహించే నిరసన కార్యక్రమాలలో ప్రజలు, యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్రా పేపర్ లిమిటెడ్ కడియం యూనిట్ లో యాజమాన్యం నిరంకుశ వైఖరి కారణంగా 1200 మంది పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని కోరారు. సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పవన్, పి తులసి, జిల్లా కమిటీ సభ్యులు సుందర బాబు, పూర్ణిమ రాజ్, ఎస్ ఎస్ మూర్తి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

**ఇరాన్ డ్రోన్లను కూల్చిన అమెరికా సైన్యం -హోర్ముజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్తతలు**



**టెహ్రాన్ జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ ముసురుతున్నాయి. హోర్ముజ్ జలసంధి లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేసింది. దీనికి ప్రతీకారంగా, ఇరాన్ తీరప్రాంతంలోని నిఘా రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులకు దిగింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది.

హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు ఇరాన్ డ్రోన్ల వల్ల తక్షణ ముప్పు పొంచి ఉందని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. ఆత్మరక్షణ చర్యల్లో భాగంగానే జలసంధిలోని ఒక ద్వీపంతో పాటు ఇరాన్ తీరంలోని కీలక రాడార్ సైట్‌లపై తాము దాడులు చేసినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మరోవైపు, ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తుండగా, అందుకు ప్రతిగా అమెరికా ఇరాన్ రేవులపై ఆంక్షలు, దిగ్బంధనాన్ని విధిస్తోంది. ఈ వారంలోనే కువైట్ ప్రధాన విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మరణించగా, డజన్ల కొద్దీ ప్రయాణికులు గాయపడ్డారు. దీనివల్ల ఎయిర్‌ఫీల్డ్ తాత్కాలికంగా మూతపడింది. ఈ దాడితో తీవ్ర ఆగ్రహానికి గురైన అమెరికా, తాజా ఘర్షణతో ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు పంపింది. రాడార్ సైట్‌లపై దాడులతో పాటు, హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ లింక్డ్ చమురు ట్యాంకర్‌ను అమెరికా సైన్యం తమ ఆధీనంలోకి తీసుకుంది. ఆంక్షల పరిధిలో ఉన్న చమురును విక్రయించడం ద్వారా ఇరాన్ లాభపడకుండా అడ్డుకునేందుకు అమెరికా ఈ చర్య చేపట్టింది. అలాగే, ఇరాన్ ఇంధన రంగానికి సహాయం చేస్తున్న పలువురు వ్యక్తులు, సంస్థలు, ట్యాంకర్లపై అమెరికా కొత్తగా మరికొన్ని ఆర్థిక ఆంక్షలను విధించింది. ఇరాన్-అమెరికా ఘర్షణ కేవలం జలసంధికే పరిమితం కాలేదు. అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ లెబనాన్‌లోని ఎక్కువ భాగాన్ని ఇజ్రాయెల్ ఇప్పటికే తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మరోవైపు, హోర్ముజ్ జలసంధి తెరవాలన్నా, శాశ్వత కాల్పుల విరమణ కుదరాలన్నా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు ఆగాలని ఇరాన్ పట్టుబడుతోంది.


ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం -నిర్లక్ష్యం, తప్పుడు నమోదులపై కఠిన చర్యలు తప్పవు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూన్ 06(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చెందిన బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఈఆర్వోలు, ఏఈఆర్వోల కోసం నిర్వహించిన "ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం" శిక్షణలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ, క్షేత్రస్థాయి ధృవీకరణ విధానాలపై బీఎల్ఓలకు సమగ్రంగా, పూర్తిస్థాయిలో శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.




**ఎన్యుమరేషన్ ఫారమ్ల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేదు**

ఎన్యుమరేషన్ ఫారమ్లు ముందస్తుగా ముద్రించబడి ఉంటాయని, ఖాళీగా ఉన్న వివరాలను మాత్రమే పూరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫారమ్పై సంబంధిత ఓటరు లేదా ఇంటి పెద్దల సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, అనంతరం వాటిని డిజిటలైజ్ చేసి డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో నమోదు చేయాలని పేర్కొన్నారు.

**ఫారమ్ తిరిగి రాకపోతే కారణాలు స్పష్టంగా నమోదు చేయాలి**

ఎన్యుమరేషన్ ఫారమ్లు తిరిగి రాని సందర్భాల్లో కేవలం నాలుగు కారణాలైన ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ అనే వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా బూత్ వారీగా ప్రత్యేక జాబితాలు తయారు చేసి ప్రజల అభ్యంతరాల కోసం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**బీఎల్ఏలు సమర్పించే ఫారమ్లపై ప్రత్యేక పరిశీలన**

బూత్ లెవల్ ఏజెంట్లు రోజుకు గరిష్టంగా 50 ఎన్యుమరేషన్ ఫారమ్లు మాత్రమే సమర్పించగలరని తెలిపారు. వారు అందించే ప్రతి ఫారమ్ను క్షుణ్ణంగా పరిశీలించి సంతకాల ప్రామాణికతను నిర్ధారించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు.డ్రాఫ్ట్ నుంచి ఫైనల్ రోల్ వరకు కార్యాచరణ షెడ్యూల్ ఖరారు జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని తెలిపారు. జూలై 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన పూర్తి చేసి సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

**మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

జిల్లాలో మొత్తం 14 లక్షల మంది ఓటర్లలో ఇప్పటికే 10 లక్షల మందికి పైగా మ్యాపింగ్ పూర్తైందని, మిగిలిన వారందరి మ్యాపింగ్ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మ్యాపింగ్ సక్రమంగా జరగకపోతే ఓటర్ల పేర్లు డ్రాఫ్ట్ జాబితాలో కనిపించకపోవడంతో అనవసర సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

**అవసరమైన సందర్భాల్లోనే డిక్లరేషన్ ఫారమ్ల వినియోగం**

ఇప్పటి వరకు మ్యాపింగ్ కాని అర్హుల కోసం మాత్రమే అనెక్సర్-4 డిక్లరేషన్ ఫారమ్ను వినియోగించాలని సూచించారు. వయస్సు, జనన తేదీ ఆధారంగా అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించాలని తెలిపారు.



**ఆధార్ గుర్తింపు పత్రం మాత్రమే**

ఆధార్ కార్డు కేవలం గుర్తింపు పత్రంగా మాత్రమే పరిగణించబడుతుందని, అది జనన తేదీ లేదా నివాసానికి పూర్తి ఆధార పత్రం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం సూచించిన ఇతర చెల్లుబాటు అయ్యే పత్రాలను కూడా అవసరానికి అనుగుణంగా పరిశీలించాలని సూచించారు.

**రికార్డుల నిర్వహణలో సంపూర్ణ పారదర్శకత పాటించాలి**

ఎవరికి ఫారమ్లు పంపిణీ చేశామనే వివరాలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. ఫారమ్లు తిరిగి రాని ఓటర్ల జాబితాలను పంచాయతీ, మున్సిపల్, తహసీల్దార్, ఈఆర్ఓ మరియు కలెక్టర్ కార్యాలయాల నోటీస్ బోర్డులపై ప్రదర్శించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**రాజకీయ ఒత్తిళ్లకు లొంగవద్దు**

ఎన్నికల ప్రక్రియలో రాజకీయ ఒత్తిళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగవద్దని సిబ్బందికి సూచించారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే ఏఈఆర్ఓ లేదా జిల్లా అధికారులకు సమాచారం అందించాలని, ఫీల్డ్ స్థాయిలో సిబ్బందికి పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

**తప్పుడు నమోదులు, నిర్లక్ష్యంపై కఠిన చర్యలు**

ఓటర్ల నమోదు ప్రక్రియలో తప్పుడు వివరాలు నమోదు చేసినా, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినా చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం -1950లోని సెక్షన్ 31, 32 ప్రకారం జైలు శిక్షలు, జరిమానాలు విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**జూన్ 14 నాటికి వంద శాతం లక్ష్యం సాధించాలి**

ప్రత్యేక సర్వే, మ్యాపింగ్, ఫారమ్ల డిజిటలైజేషన్ తదితర పనులను జూన్ 14లోపు వంద శాతం పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం భారత ఎన్నికల సంఘం సరఫరా చేసిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు)కు గొడుగు, క్యాప్ తదితర వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వేలు, ఎన్నికల విధుల నిర్వహణ సమయంలో ఎండ, వర్షాల నుంచి రక్షణ కల్పించడంతో పాటు విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, నంద్యాల ఆర్డీఓ మరియు ఈఆర్ఓ విశ్వనాథ్, ఆరు మండలాల తహసిల్దారులు, అన్ని పోలింగ్ స్టేషన్ల బిఎల్ఓలు, పాల్గొన్నారు

# స్వచ్ఛ నంద్యాల కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ద్వారా పట్టణ పరిశుభ్రతకు ప్రత్యేక కార్యాచరణ

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా నగర్ (గవర్నమెంట్ హాస్పిటల్ లైన్) ప్రాంతంలో నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో ఎక్కడెక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయో గుర్తించి వాటిని పూర్తిస్థాయిలో తొలగించడం, పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పరిశుభ్రతను కేవలం ప్రభుత్వ బాధ్యతగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో సాధించాల్సిన సామూహిక కర్తవ్యంగా భావించాలని సూచించారు. పట్టణ పరిధిలో రోజువారీగా అధిక మొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే ఆసుపత్రులు, హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్లు, అపార్ట్మెంట్లు మరియు గేటెడ్ కమ్యూనిటీల వంటి బల్క్ వేస్ట్ జనరేటర్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ వివరించారు. ఇటువంటి సంస్థలు తప్పనిసరిగా తడి చెత్త, పొడి చెత్తలను విడివిడిగా సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని సూచించారు. తడి చెత్తను స్థానికంగా కంపోస్టింగ్ చేయడం ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని, అలా చేయలేని పరిస్థితుల్లో మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన బయోడైజెస్టర్ యూనిట్లకు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత సంస్థలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందిస్తున్నామని చెప్పారు. "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఒక ప్రత్యేక థీమ్ను ఎంపిక చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వారం "బల్క్ వేస్ట్ జనరేటర్లకు అవగాహన కల్పించడం" అనే అంశాన్ని ప్రధాన థీమ్గా తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తోందని పేర్కొంటూ, దాని వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయంగా బయోడిగ్రేడబుల్ సంచులు, మొక్కజొన్న ఆధారిత పర్యావరణహిత కవర్లు మరియు ఇతర ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ఈ విషయమై సంబంధిత సంస్థలకు అడ్వైజరీ నోట్లు కూడా జారీ చేసినట్లు తెలిపారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, అందమైన నంద్యాల నిర్మాణానికి ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో వేయాలని, ఇంటి వద్దనే తడి-పొడి చెత్తను వేరు చేయాలని కలెక్టర్ సూచించారు.






# యోగా ను జీవన విధానంగా మార్చుకోవాలి

### యోగాంధ్ర - 2026 కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**నంద్యాల బ్యూరో, జూన్ 06( రిపబ్లిక్ న్యూస్):** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర2026" కార్యక్రమాలను నంద్యాల జిల్లాలో విస్తృత స్థాయిలో చేపడుతూ ప్రజల్లో యోగా పట్ల అవగాహన, ఆసక్తి పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాల విజయవంతమైన అమలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నంద్యాల ఇండోర్ స్టేడియంలో యోగా మాస్టర్ ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో నమోదు చేసుకున్న మాస్టర్ ట్రైనర్లు అందరూ తప్పనిసరిగా ఓటీపీ ద్వారా తమ వివరాలను ధృవీకరించుకుని తిరిగి నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయని, శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు జిల్లావ్యాప్తంగా యోగా ప్రచారం, శిక్షణ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారని కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర - 2026 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7న నంద్యాల ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, యోగా శిక్షకులు, విద్యార్థులు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం జూన్ 8న శ్రీశైలంలో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక క్షేత్ర వాతావరణంలో యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ప్రశాంతతను ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. జూన్ 12న మహానందిలో సుమారు 500 మందితో సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 17న జిల్లాలోని వివిధ యోగా సంఘాలు, యోగా అసోసియేషన్లు కలిసి యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తాయని, ఈ సందర్భంగా యోగా యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు తెలియజేసే విధంగా ప్రత్యేక ప్రదర్శనలు ఉంటాయని కలెక్టర్ వివరించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ప్రధాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. యోగాను ప్రజల జీవనశైలిలో భాగం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెలను "యోగా మాసం"గా ప్రకటించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జూన్ 7 నుండి జూన్ 21 వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యోగా సంఘాలు, శిక్షణ కేంద్రాల ద్వారా యోగా అభ్యాసం చేసి ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.


# జల ధార-జలహారతి పనులు గడువులోగా పూర్తి చేయాలి

### జల సంరక్షణ పనుల అమలులో నంద్యాల జిల్లా రాష్ట్ర సగటు కంటే మెరుగ్గా ఉంది

### మిగిలిన పనులను వేగవంతంగా గ్రౌండింగ్ చేసి పూర్తి చేయాలి

### జల ధార-జలహారతి కార్యక్రమంతో భూగర్భ జలాల పెంపే లక్ష్యం

**నంద్యాల బ్యూరో, జూన్ 06 (రిపబ్లిక్ న్యూస్):** జల ధారజలహారతి కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, ఇంకా ప్రారంభం కాని పనులను తక్షణమే గ్రౌండింగ్ చేసి వేగవంతంగా అమలు చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శనివారం అమరావతి సచివాలయం నుంచి జల ధారజలహారతి కార్యక్రమం పనుల పురోగతిపై నిర్వహించిన రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్లో వారు జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టరేట్లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఇరిగేషన్ శాఖ, డ్వామా శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాలో జల ధార - జలహారతి కార్యక్రమం కింద చేపడుతున్న పనుల పురోగతిని వివరించారు. జిల్లాలో మొత్తం 2,158 పనులు మంజూరు కాగా, వాటిలో 668 పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన గ్రౌండింగ్ చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. జిల్లాల వారీగా పనుల పురోగతిని రాష్ట్ర సగటుతో పోల్చి సమీక్షించిన సందర్భంగా నంద్యాల జిల్లా పనితీరు రాష్ట్ర సగటు కంటే మెరుగ్గా ఉన్నట్లు తెలిపారు. అయితే మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జల ధార - జలహారతి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా కేంద్ర ప్రభుత్వం అధిక శాతం నిధులు అందిస్తున్నందున, వాటిని సమర్థవంతంగా వినియోగించి పనులను వేగవంతం చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ముఖ్యంగా భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపట్టాలని సూచించారు.




**కొలిమిగుండ్ల అభివృద్ధి నమూనా రాష్ట్రస్థాయిలో ప్రదర్శన**

వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కొలిమిగుండ్ల మండలంలో చేపట్టిన వినూత్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సక్సెస్ స్టోరీగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మంత్రికి వివరించారు. ముఖ్యంగా క్యాస్కేడ్ నంబర్-26 పరిధిలో నాలుగు చెరువులను పరస్పరం అనుసంధానం చేసి వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదల, సాగునీటి లభ్యతలో సాధించిన ఫలితాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విధానం గ్రామీణ ప్రాంతాల్లో జలవనరుల సంరక్షణకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. జిల్లాలో భూగర్భ జలాల స్థాయిలను క్రమం తప్పకుండా పరిశీలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని గ్రామాల్లో పీజోమీటర్లు అందుబాటులో లేని కారణంగా ప్రత్యామ్నాయంగా ఓపెన్ అబ్జర్వేషన్ బావులను ఎంపిక చేసి వాటి ద్వారా నీటి మట్టాలను కొలిచే ప్రక్రియను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి టెక్నికల్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు కొలతలు తీసేందుకు అవసరమైన పరికరాలను కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ జలాల స్థాయిలను క్రమం తప్పకుండా నమోదు చేయడం ద్వారా నీటి వనరుల నిర్వహణ, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పన మరింత శాస్త్రీయంగా చేపట్టే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు.

# అంగన్‌వాడీ ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### శ్రీసత్యసాయి జిల్లాలో 230 ఖాళీలు

### జూన్ 9 నుంచి 18 వరకు దరఖాస్తుల స్వీకరణ

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, జూన్ 06,(రిపబ్లిక్ న్యూస్):** శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి, ధర్మవరం రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకురాలు (ఆయా) పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కె. ప్రమీల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 230 పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.

కదిరి, నల్లచెరువు, ధర్మవరం, బత్తలపల్లి, సి.కె.పల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఈ ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు జూన్ 9నుంచి 18 వరకు సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లో దరఖాస్తు పత్రాలను పొందవచ్చని తెలిపారు. పూర్తిగా నింపిన దరఖాస్తులను అదే కార్యాలయాల్లో సమర్పించి రశీదు తీసుకోవాలని సూచించారు.నిర్దేశిత గడువు అనంతరం అందే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు అర్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం తదితర వివరాల కోసం సంబంధిత సీడీపీవో కార్యాలయాలను సంప్రదించాలని కోరారు. ప్రాజెక్టుల వారీగా ఖాళీలను పరిశీలిస్తే కదిరి ప్రాజెక్టులో 70, నల్లచెరువు ప్రాజెక్టులో 51, ధర్మవరం ప్రాజెక్టులో 21, బత్తలపల్లి ప్రాజెక్టులో 63, సి.కె.పల్లి ప్రాజెక్టులో 25 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఈ నియామక ప్రక్రియ ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com